నూర్జహాన్

[నాటకం]

రచయిత:

కొప్పరపు సుబ్బారావు

"రోషనార", "నేటినటులు వగైరా", "తారాశశాంకం", "వసంతసేన"
ఇత్యాది నాటకరచయిత

ప్రకాశకులు:

ది మోడరన్ పబ్లిషర్సు (రిజిష్టర్డు)

హెడ్డాఫీసు : తెనాలి - బ్రాంచి : విజయవాడ.

 1948 [వెల రు 1—8—0

★ పాత్రలు ★

—: పురుషులు :—

జహాంగీరు	మొగల్ పాదుషా
షేర్ ఖాన్	మెహెర్ భర్త
ఖుస్రూ	జహాంగీరు పెద్దకొడుకు
షాజహాన్	,, రెండో ,,
షహర్యార్	,, నాల్గో ,,
మహాబత్	మొగల్ సేనాధిపతి
మీర్జా	ఖజాంచి, మెహెర్ తండ్రి
ఆసఫ్	మీర్జా కొడుకు
సంగ్రామ్	జహాంగీరు అంతరంగికుడు
వంది	భట్టు
మాగధుడు	భట్టు
కాలైసాబ్	పఠాను బాటసారి
రణసింగ్	రజపుత్ సర్దారు

—: స్త్రీలు :—

మెహెర్	నూర్జహాన్
లైలా	మెహెర్ కొమార్తె
జోధపురి	జహాంగీరు పట్టమహిషి
మాతి	దాసి

సామంతులు, దండనాధులు

నర్తకులు, హంతకులు మొదలగువారు

అంకం ఒకటి

రంగం ఒకటి

వందిమాగధుల ప్రశస్తి చదువుతుండగా తెర నెమ్మదిగా పైకి పోతూవుంటుంది రంగంమీద మీర్జాగయాష్, అసఫ్‌ఖాన్, సంగ్రాం, సామంతులు మొదలగువారు బాదుషాహ కోసం నిరీక్షిస్తూ కనబడుతారు — మోకీకూడావుంది.

వంది — హింద్ కా అఖండ్ సమ్రాట్ ఆరహేహైఁ! హోషియార్!

మాగ — కర్తుం, అకర్తుం, అన్యథాకర్తుం, సశక్తిమాన్ ఆరహేహైఁ, హోషియార్.

వంది — తైమూర్‌లంగ్ రాజవంశ్ రత్నాకర్ కే పై రాహువాధ్ దగ్‌జ్యోతిపుంజ్ కా రాశీ ఆరహేహైఁ! హోషియార్!

మాగ — ఇరాన్, తురాన్, ఇస్పహాన్, ఉదేపూర్, జోధపూర్, జస్సల్‌మీర్ ఇత్యాది శతసహస్ర మండలాధీశ్వర్ కా అధీశ్వర్ ఆరహేహైఁ! హోషియార్!

వంది — జల్మేభీమ్, దానేకర్ణ్, మానేశసంగ్, దుష్మనోంకే భుజంగ్, జంగ్ మైదానేకేసింగ్, ఆరహేహైఁ! బజావో భేరీమృదంగ్, బజావ్!

తూర్యారవాలతో జహంగీరు ప్రవేశం. పరధ్యానంలో గాఢంగా నిమగ్నుడై ఉన్నట్లు జహంగీరు వైఖరి చెప్పక చెబుతున్నది. అతడు సింహాసనంమీద కూర్చున్న వెంటనే అసఫ్‌ఖాన్ ఈదిగువ పద్యం చదువుతాడు. పద్యభావానికి అనురూపంగా దాసీలు ఆయా కానుకలు తీసుకవస్తారు.

అసఫ్ — సీ. శ్రీ శ్రీ యఖండకీర్తి క్రాంత కకుబంత!
గాంధహారంపిన కాన్కలివిగో!
శిల్ప, గాన, కవిత్వ, చిత్రకళోద్ధార
కాశ్మీర మంపిన కప్పమిదిగో!
జయదుందుభిధ్వాన చకిత శాత్రవలోక
లంకయర్పించిన సుంకమదిగో!
ఆసేతుశీతనగాధ్యక్ష! ఈరాన్ తు
రానులంపిన నజరానలివిగో!

హిందుముస్లిము సంధాన హితవిధాన!
చల్లనగు నీదుపాలన నుల్లసిల్లి
హైందవ ప్రజ 'జై'! 'జై'! జహాంగిరనుచు -
కోటివాక్కుల నినదించు ఘోషయిదిగో!

(అంతా "జై" బాదుషాకు "జై" అంటారు)

మీర్జా—జహాఁపనా! విలాయతీసాబ్ తమదర్శనార్థం వేచియున్నారు.

జహాన్—విలాయతీసాబ్? కౌన్ హై విలాయతీసాబ్?

మీర్జా—ప్రపంచ పర్యటనంచేస్తూ ఈ హిందూ దేశంవచ్చి తమదర్శనానికై ఎదురు చూస్తున్న ఫ్రాన్సుదేశ్‌వాలా మస్యూర్ కెలై.

జహాన్—హాఁహాఁ కెలైసాబ్ ఫరాఁస్‌ఖాన్ అచ్ఛా. ఆసఫ్! తుంజావ్ ఉస్ ఫరాఁసీకో అందర్ భేజో!

(ఆసఫ్ నిష్క్రమణము)

జహాన్—మీర్జా!

మీర్జా—జోహుకుం ఖుదావంద్!

జహాన్—నీ అల్లుడు-మహావీరుడూ-న షేర్‌ఖాన్-ఎట్లున్నాడు? గాయాలు మానినవా?

మీర్జా—ఇంకను పూర్తిగా మానలేదు.

జహాన్—పాపము! పొత్తుగా లేవలేని స్థితిలోలేదుకదా. దర్బారుకు రాగలడా?

మీర్జా—దేవర చిత్తము.

జహాన్—మాకు వినోదార్థం మేము కోరిన వెంటనే పెద్దపులితో ద్వంద్వయుద్ధం చేసి అఖండ విజయ-పొందిన-అతని అనన్య బలపరాక్రమానికు ఆగ్రానగరమంతా హాహాకారం చేసింది. షేర్‌ఖాను ఎన్నోవిధాల ధన్యజీవుడు సుమా.

మీర్జా—(ధ్వని అర్థమైనప్పటికీ చలించకుండా) కావచ్చును.

జహాన్—(రానివ్వు తెచ్చుకుంటూ) ఔను మరి షేర్‌ఖాను అన్నివిధాలా ధన్యజీవుడే. అతణ్ణి ఈక్షణంలో మా సన్నిధికి రప్పించి, కౌగిలించి, ప్రశంసించి మా ఆనందాన్ని అమోఘాగ్రంగా వెల్లడించవలెనన్న గాఢ కుతూహలం మాకు కలిగింది. — మీర్జా! నీవుపోయి షేర్‌ఖానును రమ్మని చెప్పెదవా?

మీర్జా—ఆజ్ఞయా?

జహాన్—మరి షేర్‌ఖానుకు ఆజ్ఞయా! ఆజ్ఞ కాదు. "ఆహ్వానము" అని చెప్పు!

(మీర్జా అనిష్టంగా నిష్క్రమణం)

జహాన్—(ఆశనిరాశపూరితదృష్టితో కొంతసేపుచూచి నిట్టూర్పువిడిచి) సంగ్రాం!

సంగ్రాం—జోహుకుం ఖుదావంద్!

జహాన్—మొదటి ప్రయత్నం వృథా అయింది!—పెద్దపులియే ఓడింది! షేర్ ఖాన్ గెల్చాడు! సంతోషమే! కాని—

సంగ్రాం—అయినట్టు ఇంతటి ప్రయత్నమైతే దేవరవారి ఖంకారంతో బాగా వుండేది!

జహాన్—కానీ-రెండో యత్నమైనా వృథా కాకుండా, తగిన ఏర్పాట్లన్నీ మెలకువతో చేశావా?

సంగ్రాం—చేశాను సమ్రాట్!

జహాన్—ఏనుగును సిద్ధపరచావా?

సంగ్రాం—(నేపథ్యంవైపు చూపిస్తూ) అదిగో సమ్రాట్! ఆగ్రానగరమంతా గాలించి, గాలించి మొనకటికం నల్ల మదపుటేనుగును పట్టితెచ్చా!

జహాన్—మంచిది. మావటివాడు?

సంగ్రాం—అదుగో, ఏనుగుమీద నలుపులో కలిసిపోయి కనబడుటలేదు!

జహాన్—ఎవరువాడు!

సంగ్రాం—హబ్షీ దేశస్థుడు కటికకసాయి అరవుగుఱ్ఱపుసమీపమున నాల్గుమగలమందం మొత్తం మాకుదున్నాట బలవుంటాడు సమ్రాట్!

జహాన్—బలవు నీకూవుంది!—కానీ, ఈ రెండో ప్రయత్నానికి అనుకున్న ఫలితం కనపడకపోతే ముందు నీబలవు – – – – జాగ్రత్త!

సంగ్రాం—చిత్తం చిత్తం!

జహాన్—మావటివానితో ముందుగా చెప్పితివా?

సంగ్రాం—ఆ! పదివేల అషర్ఫీలు బహుమానం యిప్పిస్తానని ఆశపెట్టాను. ఇక సందేహమెందుకు సమ్రాట్! షేర్‌ఖానును ఆ హస్తి విసిరినా ఆ హబ్షీ విడుచుట కల్ల!—కాని జహాఁపనా! నాకు ఒకఆలోచన కలిగింది.

జహాన్—ఏమిటది?

సంగ్రాం—షేర్‌ఖానును చంపకుండానే, ఈ వ్యాపారం ఎందుకు పరిష్కారం చేసుకోకూడదు?

జహాన్—అది ఎట్లుసంభవం?

సంగ్రాం—అన్నివ్యాపారాలవలెనే ఆడుదానితో సంబంధించిన వ్యాపారంకూడ ఒక్కొక్కప్పుడు బేరానికి తెగవచ్చు!

జహాన్—అంటే !

సంగ్రాం—అంటే ? షేర్‌ఖాన్ వద్ద ఒక అమూల్యమైన, అలోక సుందరమైన వస్తువు ఉంది. ఆవస్తువును కనుక ఇచ్చి వచ్చిన ధరకట్టి అతడు మీకేల విక్రయం చేయ కూడదు.

జహాన్—మూర్ఖుడా ! షేర్‌ఖాన్ వంటి వీరుడు అట్టిపనికి ఒడంబడునా ?

సంగ్రాం—అవసరమైతే ఒక్కొక్క ప్రశ్నకు ఏలాంటి పనైనా చేయిస్తుంది. షేర్‌ఖాను యువకుడు, ఆశాపరుడు, ఇప్పుడు చిన్న నౌకరీలో వున్నాడు. దేవర కృతజ్ఞతను, ఆర్జించుకుంటే అతడు మన్సబ్‌దారే కాదు, సుబేదారే కాదు, చివరకు మొంగలాయి సైన్యానికంతా నాయకీ బహద్దర్ కావచ్చు.

జహాన్—సరే మంచిది. నీ వుపాయం కూడా సమంజసంగా నే వుంది. కాని-ఇప్పుడు కాదు. ఈ రెండో యత్నం కూడా నిష్ఫలం అయితే, నీ వుపాయాన్ని మూడో యత్నంగా నీవే వుపయోగించి చూతువు గాని.

సంగ్రాం—జో హుకుం ఖుదావంద్ !

వంది—జహాంపనా ! కళై దొరగారు తమయాజ్ఞకు నిరీక్షిస్తున్నారు.

జహాన్—లే ఆవ్ !

(వంది నిష్క్రమణం)

జహాన్—రాజా! ఈ కళైను ఎందుకు పిలిపించానో నీకు తెలుసునా ? షేర్‌ఖాన్ వంటివీరులు భారతదేశంలో ఉన్నారని చూపించుటకే !

సంగ్రాం—ఔను ! దేవర ఉద్దేశాలు, దేవతా ఉద్దేశాలే !

(వందివెంట కళై ప్రవేశం)

కళై—Good Morning to Your Majesty!

జహాన్—హా హా హా—జనాబ్ కళై—ఆయియే—బైఠీ !

(మోతి బెరిమొక మధుపాత్ర అందిస్తుంది.)

జహాన్—(మధువు అనుతూ) కళై సాహెబ్! మీ రాజ్యంలో వున్న చిత్రకారుల సాటి యే రాజ్యంలోనూ లేరని, ఒకనాడు మీరు సగర్వంగా చెబుతూ, నిదర్శనంగా ఒక చిత్రపటం నాకు బహూమానం చేశారు జ్ఞాపకం వుందా ?

కళై—yes ! yes !

జహాన్—ఏదీ ! (మోతి ఒక దంతపుపెట్టె అందిస్తుంది దాన్ని తెరుస్తూ) మీరిచ్చిన ఆ చిత్రపటానికి నా చిత్రకారుల చేత నాలుగు నకళ్లు వ్రాయించాను చూడండి

కళై—(చూచి ఆశ్చర్యపడుతాడు)

జహాఙ్ — ఆ అయినింటిలో మీరిచ్చిన మాతృక ఏదో గుర్తించగలరా ?

కెలై — Good Gracious ! ఏది మాతృక ? ఏది అనుకరణం ? అన్నీ మాతృకల వలెనే వున్నవి.

జహాఙ్ — హాహాహా ! కెహితము ! కొఱాబడా ? తుమ్హారే దిలాయిబీ యా హమారీ భారత్ వర్షకా చిత్రకార్ ? కెహాఁ ! ఈ భారతవర్షం ప్రపంచానికంతా కళాపీఠం.

కెలై — Why ?

జహాఙ్ — గవాక్షం కాను చూడండి !

సీ. తిలకించు ! ముత్యాల పంక్తికి యూకిపనకొండ
తలలాంచి హిమాయనాధవళగిరుల —
పరికించు ! రాయి రత్నాలు నాక ప్రతిరూపమై
సివమెత్తి పరువెత్తు జీవనదుల —
అరయుమా ! మరకజ్జాజనర జాతీం బరికించి
తలలెత్తినవ్వు మహావృక్షాల తరుల —
కను ! ఇంద్రధనువు వేడుగల్ల కలంకారి
రంగులద్దిన మేటి నింగిచీర !
ఇట్టి సుందరదృశ్య మెందేని కలదె !
ఇట్టి భూతల స్వర్గ మెందేని కలదె !
ప్రకృతి స్వయముగ నలినికేబట్టి, తీర్చి
దిద్దిచెక్కిన బొమ్మ యీ దివ్యభూమి !

వంతి — జహాఁపనా ! మంత్రిజీ, షేర్ ఖాఙ్ జీ వస్తున్నారు! (మీర్జా, షేర్ ఖాఙ్ ప్రవేశం)

జహాఙ్ — ఆవో షేర్ ఖాఙ్ !_ఆవో ! మేరేప్యార్ ! మేరేవీర్ షేర్ ఖాన్

షేర్ — (బందగీచేస్తాడు.)

జహాన్ — కెలైసాబ్ ! పెద్దపులితో భయంకర ద్వంద్వసంగ్రామంచేసి అఖండ విజయం పొందిన ఇట్టివున్ని మీ దేశంలో వున్నాడా ?

కెలై — ఖ్మాట్ ! మా దేశంలో పెద్దపులులే లేవు. కాని, గ్రీకుదేశంలో హెర్క్యులిస్ అనే ఒక ప్రచండ బలశాలి వుండేవాడని, అతడు ఒకప్పుడు సింహముతో మల్లయుద్ధం చేసి దాన్ని తునాతునకలుగా చెండాడేనని పురాణాలలో చదివిన జ్ఞాపకం ఉంది.

జహాఁ—హ హ హ ఖడ్గమృగమా ! ఇంతేనా ! అసలైనా పురాణగోష్ఠి

సంగ్రాం—జహాఁపనా ! ఖడ్గమృగంకంటె ఏనుగును చంపడం ఎక్కువకష్టం సుమండీ !

జహాఁ—ఎవరికి ?—మనషేర్‌ఖాన్‌వంటి వీరునకా ?

సంగ్రాం—కాదు హెర్క్యులీస్‌కి ! మన షేర్‌ఖానుకు ఈ మర్త్యలోకంలో వున్న ఏనుగే కాదు. ఇంద్రలోకంలోవున్న ఐరావతమైనా జోహారు చేయవలసిందే !

జహాఁ—షేర్‌ఖాన్ !

షేర్—జోహుకుంఖుదావంద్ !

జహాఁ—నీవు పెద్దపులితో పోరాడిన అద్భుత దృశ్యాన్ని ఈ కలైసాబ్‌కు చూపజాలక పోతిని. ఇప్పుడు నిన్ను ఏనుగుతో పోరాడించి వీరికి ప్రత్యక్షంగా చూపించవలెనని మాకు గాఢమైన అభిలాషకలిగింది !

షేర్—దేవరయాజ్ఞ !

జహాఁ—అదీ వీరలక్షణం ! సంగ్రాం ! పోయి ఒక ఏనుగును సిద్ధంచేయుము ?

సంగ్రాం—ఆదేశం జహాఁపనా ! (నిష్క్రమణం)

కలై—సమ్రాట్ ! గాయాలు ఇంకా మానలేదు. పాపం! వెంటనేమరల ఏనుగుతో పోరాడించుట న్యాయముకాదు.

మిర్జా—జహాఁపనా ! ఒక్కమనవి.

జహాఁ—క్యాహై ?

మిర్జా—పెద్దపులితో పోరాడి రెండు దినములైనాగడవలేదు, దాని పంజాగాయములు ఇంకా పచ్చిగనే వున్నవి ఇప్పుడు మరల ఏనుగుతో పోరాటం ! ఈ కుర్రవాని శ్రేయస్సు సమ్రాట్ కోరినయెడల ఈ పోరాటం ఈనాటికి ఆపించవలెనని నామనవి.

కలై—ఔను. నామనవికూడాఅదే !

షేర్—జహాఁపనా ! పెద్దపులితో పోరాడి నేనుఎంత అలసియున్నా, మీకు ఆనందం సమకూర్చవలెననే ఉత్సాహం నాబడలికనంతయూ మరపించినది ఆజ్ఞ !

జహాఁ—బడీబాత్‌హై ! బడీబాత్‌హై ! మొగలాయ్ యోధోంసబ్‌సే తుమ్ వీరాధివీర్ హో షేర్‌ఖాన్ !

సంగ్రాం—(ప్రవేశించి) జహాఁపనా ! ఏనుగు అదిగో సిద్ధంగావుంది.

జహాఁ—షేర్‌ఖాన్ !

షేర్—(కత్తిదూసి) జయ్‌హో!. జహాంగీర్ బాదుషాకీ జయ్‌హో (నిష్క్రమణం)

కెప్టెన్ మనసు అల్లకల్లోలంగావుంది — మీర్జా మనసు తుఫాన్‌లో కొట్టుకు పోతూంది—తెరలో పోరాటం ఆరంభమైంది—

సంగ్రాం—అదిగో! తొండంతో మెలికవేసి గట్టిగాపట్టుకుంది! అయ్యో! అయ్యో!—ఆ—తప్పించుకుంటున్నాడు.

కెప్టె—Ah! there! there! హోషియార్! షేర్‌ఖాన్! హోషియార్ That's Right! That's Right! Glorious!

సంగ్రాం—తొండాన్ని తోటకూర కాడవలె తునాతునకలు చేశాడు సమ్రాట్!

జహాన్—బహాదురస్కుంహై! బహాదురస్కుంహై!

సంగ్రాం—అదిగో! అమ్మయ్యో! ఈసారి కాళ్ళతో ఇరికించు కుంటున్నది! అదిగో! అయ్యో! అయ్యో!

మీర్జా—జహాఁపనా! కాలికింద నలిగిపోతున్నాడు! చూడండి! చూడండి అయ్యో! అయ్యో! దయచేసి పోరాటం ఆపించండి!

సంగ్రాం—అరెరే! తప్పించుకున్నాడే?—బలే! బలే! కాలును చొప్ప కట్టను నరికినట్లు రెండు ముక్కలుగా చేశాడు.

కెప్టె—Wonderful! Wonderful!

సంగ్రాం—శాబాష్! వీరావేశంతో ఎగిరి ఏనుగమీదికెక్కి దానికళ్ళను కత్తితో అడుగంట త్రవ్వుతున్నాడు సమ్రాట్!

కెప్టె—Treachery! Treachery! మోసం! ఆ మావటివాడు చూడు! వెనుకనుంచి కత్తిదూస్తు తున్నాడు! I will shoot that nigger;

మీర్జా—ఇంకా అన్యాయమా?

కెప్టె—షేర్‌ఖాన్! మావటివాడు జాగ్రత!—ఆ! Right! That's right! Dispatch him to the Devil! Right! Glorious!

సంగ్రాం—మావటివాడు చచ్చి క్రిందకు దొర్లాడు. ఏనుగచచ్చి పిల్లిలా పడ్డది. ఇంకేముంది! కథ కలాస్!

మీర్జా—(పెద్ద నిట్టూర్పుతో) అల్లా! తుమ్హీహో రక్షక్! తుమ్హీహో రక్షక్!

(రక్తసిక్తాంగంతో షేర్‌ఖాన్ ప్రవేశిస్తూ)

షేర్—జయ్‌హో! మేరెస్వామి జహాంగీర్ బాద్‌షా కీ జయ్‌హో!

జహాంగీరు తనమెడలోని పతకము అతని మెడలో వేసి, వీపుకొట్టి నిశ్శబ్దంగా వెళ్ళిపోతాడు.

కాశై— షేర్ ఖాన్ ! నీవంటి యోధుణ్ణి కన్నప్రేమతో నాభూమాత ఎంతపులకరిస్తున్నదో. (నిష్క్రమణం)

మిర్జా— (జహంగీరు వెంటవెళ్తూ) బేటా ! సేను బాదుషాను పంపించి నీకోసం పల్లకితో ద్వారంవద్ద సిద్ధంగావుంటా ! (అటూ నిష్క్రమణం)

(షేర్ఖాన్ కూడా వెళ్ళబోతూంటే)

సంగ్రాం— షేర్ ఖాన్ !

షేర్— (ఆగును)

సంగ్రాం— సామ్రాట్టుకు నీమీదవున్నంత ఆదరం, అభిమానం, అనురాగం తనకొలువులోవున్న ఏ యితరఉద్యోగి మీద కూడా నభూతో, నభవిష్యతి, అని నాకు ప్రచండమైన అనుమానం.

షేర్— నీ సదభిప్రాయానికి నాసలాములు.

సంగ్రాం— షేర్ ఖాన్ ! ఆయనకు నీపైగల అనురక్తియే గొప్పదో - నీకుఆయన యెడలగల రాజభక్తియే గొప్పదో నిర్ణయింపగల ఏదైనా ఒక వినూత్న ఘట్టం తటస్థించిన యెడల ఏమిజరుగునో !

షేర్— (మాట్లాడడు)

సంగ్రాం— ఆహాహా ! అట్టి సమ్రాట్టుకోసం నీవంటి రాజభక్తిపరుడు చేయజాలని స్వార్థత్యాగమూలేదు! అట్టిరాజభక్తిపరుపై ఆ సమ్రాట్టు వర్షింపజాలని ధనధాన్య మణి కనక వస్తువాహన బిరుద లాంఛనములూలేవు. షేర్ఖాన్ ! ఏమంటావ్ ?

షేర్— నీ ప్రసంగం వీనుల విందుగా వుంది

సంగ్రాం— ఇంతవేల అట్టిస్వార్థత్యాగం ఒకటి నీవల్ల కావాలిఅని ఆసమ్రాట్టు ఆ జీవితకాల ఇట్లే ఒక్కసారి మాటాయగా అంటేచాలు, నీవంటియోధుడు ఏత్యాగమైనా చేస్తాడు. పంచాగ్ని మధ్యంలో అహంకంగా పడిపొమ్మన్నా, ధవళశిఖరాగ్రంనుండి గుభాలున దూకిరమ్మన్నా, లేక తన మనస్సును హరించిన ఎట్టి వస్తువును కోరినా, వస్తువునే కాదు, ప్రాణమిత్రులను, ఆప్తబంధువులను, తల్లిని, తండ్రిని, అన్నలను, తమ్ములను, కొడుకులను, మాటవరుసకు ప్రాణ సమానమైన భార్యనైనాసరే—

షేర్— అధముడా ! ఆపు నీ అసభ్యప్రసంగం.

సంగ్రాం— కాదు షేర్ఖాన్ ! రాజభక్తి—

షేర్— భక్తి ? ఇట్టిదా నీరాజభక్తి ? గ్రహించా. నీవు నీరాణాసాహెబ్ బిరుదమును సమ్రాట్ వల్ల అట్టే ఆర్జించి యుండుటవని ఇప్పుడు విస్పష్టమైంది. తుచ్ఛుడా !

చ. పదములు పాడి యేలికలపై, బిరుదుల్ గొనకేర్చు బట్టుకున్
జెదవుల రాజభక్తి; యెద పీసము తగ్గని స్వార్థసక్తి; లో
నుదరముపైన రక్తి; వెలికో జగదుద్ధరణ ప్రసక్తి; యీ
చదువులు చెప్పు నీ బ్రతుకు చందమెరింగితి బాలిశాధమా!

సంగ్రాం—(ఒరమీద చేయివేసి) షేర్‌ఖాన్ !

షేర్—(తానుకూడా కత్తి సెమ్మదిగా దూస్తూ) బిరుదులగులాం ! నీకుకత్తి కూడ ఉన్నదా, ఇదిగో నీహస్తిని నీహస్తిని కంపతుండేమూలుగా ఛంపాడిన శ్రీ ద్వేషంతో ఇంకనూ నృత్యంచేస్తుంది షేర్‌ఖాన్ ఖడ్గం రా ! కానేమి ? —

సంగ్రాం— (కంపం పుట్టగా, ఒరనుండి చేయి తీసి వేళాకు) షేర్‌ఖాన్ ! నీవు రౌద్రుడవేయని నేనెప్పుడూ మెచ్చుకుంటా.

షేర్—ఛీ ! పిరికిపందా (కత్తిని ఒరలో పెడుతూ) నీపేరు సంగ్రామ సింహుడు కాదూ! ఈ పేరు పెట్టిన నీతలిదండ్రులుపాపం ఎంత అమాయికులు ! నీవు సంగ్రామ సింహుడవు కాదు. గ్రామసింహుడవు. (నిష్క్రమణ)

సంగ్రాం—ఏమీ ! గ్రా—మ—సిం—హు—ణ్ణా !

(తెర)

రంగం రెండు

(వీధి. వందిమాగధుల ప్రవేశం)

మాగ—క్యారే వందీ !

వంది—అరే ! హమ్దేక్యా కేవంకీహాని చెప్తాంరే మాకీ ! నీకీపిల్సి నిన్నగాక మొన్న ఏం హిప్పించాం నాఖరీ !

మాగ—రే! రే ! పుర్సిగోయా- మాఫ్ కరో! మరీ నీకీ ఏం హానాగా? -అచ్ఛా జనాబ్ వందీ పాద్షా మహరాజ్ !

వంది—అరే !-చుప్ ! హైపాద్షా !—బాప్రే ! అస్సల్ పాద్షాహినాన్నాయితో పుచ్ఛల్ హుంతా పచ్చడీ హైతాది !

మాగ—హాఁ ! హాఁ ! అచ్ఛా ! అయితే !—క్యారేవంకీ !—అరెరరెర్

వంది—క్యాబే మాగధ్ !

మాగ—ఓపాదుషా హుంతాబేకార్ పని చేశాడుక్యాం ?

వంది—క్యాహై వో !

మాగ—ఓ షేర్‌ఖాన్‌కా గల్లామే హార్ దాల్కే చుప్కేగయా ! హెట్కోభీ కూడా మాటసెప్పలేద్ !

వంది—వది వుండాదిరే దేవతారహస్యం.

మాగ—అరే ! మాకీభీకొంచెం తెల్సు—ఓ షేర్‌ఖాన్‌కా ఏక్‌హోడ్యాడ్ హై ఉస్కీనాం మెహరున్నిస్సాహై, ఓబడీ అందంచందంకల్కే వాం సునా! ఓ హడ్యాడ్ పర్ బాదుషాకీ జర్రా—హి—హిహి—

వంది—జర్రా కామారే-పూరావుంది.

మాగ-భాయీ ! ఓ మెహరున్నిసాకు పాదుషా ఎప్పుడు సూశాడ్ ? ఎల్లా సూశాడ్ !

వంది—పదిమూడ హారవమత్సరాల్ కింద-హప్డూ మెహరున్నిసాకు ఫెండ్లికాలేద్ హెట్కీరోజ్ జనానాలో బడీనాచీ హచ్చీగా జర్గింది. హద్దా అక్బర్ పాదుషా హున్నాడ్-షౌర్ సలీం, అంటే జహాంగీర్ భీ వున్నాడ్.

మాగ—ఫిర్ క్యాహువా ?

వంది—హద్దా ఓ మెహరున్నిసా సేసింది వొట్కేనాచ్ - పాడింది హెట్కేపాట హదీసూసి జహాంగీర్ సాబ్ ఏక్‌దమ్ దివానాహోగయా.

మాగ—ఫిర్ ఓ మెహరున్నిసాను ఫట్కోని జహాంగీర్ హొంద్కు సేస్కోలే హెల్కి?

వంది—సేస్కోవాలాఅని బడీఖుషీ సేశాడ్. మగర్ మెహరున్నిసా మాఫిక్ గరీబ్ బేటీ రోడల్ హైతే పాదుషాకు పర్వానష్టంహానీ, ఓఅక్బర్ జహాంగీర్కో దబాయించి ఓ మెహరున్నిసాను షేర్‌ఖాన్‌కీయిచ్చి నిఖాసేసి, హిద్దర్నిపట్టి అగ్రానుంచి బర్ద్వాన్‌కు తోలిపాకేశాడ్. జోధ్‌పుర్ బాయికి తెచ్చి జహాంగీర్కు నిఖాసేశాడ్.

మాగ—ఆరెరె ! పద్ధారు సమత్సరాల్ గడ్సిపోయినా ఓ పాదుషాకు మెహరున్నిసామీద పెర్మా బడీ గర్మాగరంమే వుంకే!

వంది—పోః!—మర్రికెట్టు హెల్కీ, మస్సిత్రేమా హెల్కీ, తల్లితరుపట్టి పెల్లగించక పోతే, ఉన్నాకొద్ది హూడల్ పెట్టి, కన్నుమిన్ను కప్పిస్తాదిరే !

మాగ—క్యారే ? ఓ మెహరున్నిసాకుభీ పాదుషామీద పెర్మావుండాదా ? లేదా ?

వంది—అరే హొడ్యాడ్కి మన్సు హెంవుండాదో వాల్లాకీ తెల్సు !

(అప్పుడు రొనరొనలాడుతూ మోతీప్రవేశం)

మోతి—(మాగధుణ్ణి చెవిపట్టుకొని త్రుళిచేస్తూ) ఇక్కడ మిడుకుతూ ఇకా సత్ర్వ చేస్తున్నవు? నడిబజారులో అంతఃపుర రహస్యాలన్నీ ఆలాపనచేస్తున్నావా? అయ్యో! అయ్యో! మూర్ఖచాకిరీవల్లనాపెంటే కొంపమునిగిపోతుందే!

వంది—హాఁ. ఎంత పిర్యాదం! ఏ ముండీక్ హుబ్బ్రహంతా గట్టివుందో, లేకపోతే రంభాన్కి ఫోట్టుక్రందో హసీక్ నాఖరీహుష్పం పిసంద్కా నాకీఫీసిచ్చ హైతాం. మగర్ మోతీబాయ్! హి హి హి! నీకయా ఖోంచా చూకీనూకవుంటే, సిచ్చాభీరాని సచ్చిపోతా.—

మోతి—నోరుకట్టిపెట్టు. నా మొగుడు షేక్ ఖాన్ వంటి వీరుడు కాకపోయినా నీజహాంగీరుతనం మటుకు నావద్దరసాగదు. వింటున్నావా? కమ్ బఖ్త్! — రా ఇంటికి పోదాం! (అంటూ మాగధునితో నిష్క్రమణం)

వంది—బాప్రే! హిమోతీసూస్తే మంచిహందమైన పువ్వు. క్యాహోయిరా! హి పువ్వుకో హందం వుడిగాడు గండంలేదు!

(అదిపోవుచుండగా సంగ్రామసింహుడు ఎదురుగా ప్రవేశం)

సంగ్రాం—వంకి!

వంది—హాఁ రాజాసాహెబ్! సలాం! సలాం!

సంగ్రాం—నీవు ఉర్దూలోను సంస్కృతంలోను మాంచి పండితుడవట?

వంది—హాఁ సర్కార్! మాబిట్రాజా హస్మీఅంతా ఒకే పండిక్ హై! మా నాయన హుర్దూలో మాతాత సమస్కృతంలో బడీ పైల్వాన్ హై!

సంగ్రాం—పైల్వాన్!?

వంది—హాఁ! సర్కార్! హింతా హింతా హార్బీవచ్చి, హింతా హింతా పండిత్ వచ్చి, హింతా హింతా పరీచ్చా సేసినా మానాయనామాతాతాహాళ్కి ముక్క ఫట్కానీ మాదంగళీతాలు హిస్తే, తర్కం గిర్కం ఛోడ్కే హాక్ తినేవాళ్లు సర్కార్! హాఁ!

సంగ్రాం—అయితే నీవంటి పండితపుత్రుడు ఇక్కడవుండగా ఊరంతా అవనవ రంగా వెతికాను సుమా.

వంది—అచ్ఛా క్యాహోనా సర్కార్?

సంగ్రాం—వచ్చింది, నీపాండిత్యానికి పరీక్షాసమయం వచ్చింది! కానుకోమరి. 'గ్రామసింహు' అనేపదం ఏభాష? దానికి అర్థమేమిటి?

వంది—గ్రాంసింహం?! అర్ర్! హిదీ దేవతా భాషాఅండీ!

సంగ్రాం—గొప్పభావమేనా ! నేనూ అలాగే అనుకున్నానుసుమా ! కాని,— ఆమాటకు అర్థంఏమిటి ?

వంది—అరదం ? గ్రామాన్కి షింహంవంటివాడు గ్రాంసింగోజీ !

సంగ్రాం—హిహిహి ! భేష్ ! భేష్ !—కాని-చూడు- గ్రామాల్లో ఎక్కడైనా సింహాలు ఉంటాయా ? నేనెక్కడా చూడలేదు.

వంది—ఇంకా హరదం కాలేదా సర్కార్ ?

సంగ్రాం—కాలేదు_అంటే-మరి-

వంది—అచ్ఛా ! సునోసర్కార్ ! అస్సల్‌షింహం హడ్విలోవుండే జంగ్లీ-హికి షింహం గ్రామంలో తిర్గే ఘరానా. హాకి మన్సికీనూస్తే మర్యాదలేకి హూతితెలిసి పస్ఫు సూపిస్తాది. హిదీ మన్సికీనూసి మర్యాదసేవి తోకఆడిస్తాది.

సంగ్రాం—తోక ! ?

వంది—హాఁసర్కార్ !

సంగ్రాం—అరెరే ! — ఇదా ! — కుక్క ?

వంది—కుక్క కాదు సర్కార్ ! — షుక్కుం ! భైరవ్ !

సంగ్రాం—(ఒరలోనుంచి కత్తిదూసి దర్జాగాచేయిపెట్టి) హహ్హ !—ఓసీషేర్‌ఖాన్

వంది—క్యాహువాసర్కార్ ! ఓషేర్‌ఖాన్ రాజాసాహెబ్కు ఘట్కాని హింతమాట హాన్నాడువాండీ ?

సంగ్రాం—నన్నా ? — అబ్బే ! — నన్నుఆంతమాట అనడమే ! — నన్న కాదు—మరి—

వంది—మేం హెవరితోనూ షెప్పంలెండి సర్కార్ !

సంగ్రాం—అబ్బెబ్బెబ్బే! నన్ను కాదు. నామీదకోపంచేత నాతమ్ముణ్ణి అన్నాడట!

వంది—మీకీతమ్ముడు హెక్కడ్వుండాడ్ సర్కార్ !

సంగ్రాం—ఉన్నాడు. చాలాదూరదేశంలో వున్నాడు. నిన్నపొద్దున్నేవచ్చి మధ్యాహ్నమే వెళ్లిపోయాడు. వెళ్లనియ్ ! అతని అన్నను నేనులేనాయిక్కడ? ఆఅవ మానాన్ని ఆ షేర్‌ఖాన్ రక్తంలో కడిగి కడిగి ధ్యానించువరకు ఈ గ్రామసింహాని (ఓడుకరుచుకొని) — ఈ సంగ్రామసింహానికి కంటికి నిదురవచ్చుట కల్ల !

(ఒకభటుడు ప్రవేశించి సలాముచేసి)

భటు—రాజాసాహెబ్ ! వెంటనేవచ్చికలుసుకొమ్మని సర్వాట్టులవారియాజ్ఞ !

సంగ్రాం—హాజర్ ! హాజర్ ! (భటునితో నిష్క్రమణం)

వంది—జహాంగీర్ బాదుషా హెన్ని బిరుదుల్‌హిచ్చినా, ఈ షంగ్రాంజాదాకు

షేర్‌ఖాన్ ఇచ్చిన బిరుదు పొట్టకే శాశ్వతం. రాజుల్ ఇచ్చిన బిరుదు రంగుపోక్స బిరుదు. లోకుల్ ఇచ్చిన బిరుదు లోకం తెల్సిన బిరుదు!

(నిష్క్రమణం)

రంగం మూడు

దృశ్యం మూడు.

(చంద్రికోసం వీక్షిస్తూ లైలా దండలు గుచ్చుతూ పాడుతోంది. లైలాకు సాయంచేస్తూ మధ్య మధ్య మెహెరుకూడా పాడుతోంది. పాటమధ్య మీర్జా గయాస్ ప్రవేశం. అతని ముఖభావం పరికించి లైలా మెహెర్లు కంగారు పడతారు.)

లైలా—దాదా! నాయనగారేరీ ?

మెహె—అబ్బా! వారేరి ?

మీర్జా—మెహెర్! లైలా! షేర్‌ఖాన్‌కు కుశలం. ఆందోళనపడవద్దు. పాదుషాఆజ్ఞచేత షేర్‌ఖాను ఏనుగుతో యుద్ధం చేశాడు. షేర్‌ఖానే గెల్చాడు—ఏనుగే హతమైంది. కాని అక్కడక్కడ చిన్న గాయాలు తగిలినవి. పల్లకీలో ఎక్కించుకొని కొంచెంసేదతీరినతర్వాత మళ్లీపల్లకీ మీదనే ఇక్కడికి తీసుకువచ్చాం. అదిగో —

లైలా—బాబా! బాబా! (అటూ లైలా వెళుతుంది)

మెహె—(కూడా పోబోతుంటే)—

మీర్జా—(ఆపి) మెహెర్! తర్వాతచూతువుగాని—ముందు లోపలికిపోయి ఉపచార సామగ్రి తీసుకురా! —

మెహె—(ఎటుపోవుటకు తోచక, చివరికి ఇంట్లోకే వెళ్తుంది ఉపచార సామగ్రికోసం)—

(లైలామీద ఇంచుక ఆనుకొని షేర్‌ఖాను ప్రవేశం. షేర్‌ఖాను సోఫాలో కూర్చుంటాడు. ప్రక్కనేకూర్చుంటుంది లైలా. లైలాకళ్లలో అశ్రువులు ఉబుకుతున్నాయ్).

లైలా—బాబా! ఏనుగుతో పోరాడిగెల్చివచ్చావా! ఎంతఅద్భుతం! ఎంత ఆనందం! కాని—బాబా! పాదుషా ఎప్పుడూ నీచేత ఇలాంటి ప్రమాద కార్యాలే చేయిస్తాడేమిటి ?

మీర్జా—లైలా! తర్వాత మాట్లాడవచ్చు. నీవుకూడా లోపలికివెళ్లి మీఅమ్మకు సాయంచెయ్యి.

లైలా—సరే. (లైలా నిష్క్రమణం)

(ఇక జరుగబోయే సంభాషణలో మధ్య మధ్య మెహెరున్నిసా వస్తూ పోతూ ఉపచారాలు చేస్తూవుంటుంది. ఆమె వచ్చినప్పుడు మీర్జా షేర్‌ఖానులు తమ సంభాషణ ఆపు తారు.)

మీర్జా — షేర్‌ఖాన్! జీవనమరణసమస్య ప్రళయజీమూతమువలె ఘోర ఘోషార్భటులతో వచ్చి పడ్డది. ఇక శ్రేయస్కరం కాదని ఇన్నాళ్లూ దాచివుంచిన మెహెర్ వివాహ పూర్వగత గాథ ఇవ్వాళ నీకు చెప్పివేశా. ఇక ఒక్కటే మార్గం. శ్రద్ధగావిను — షేర్‌ఖాన్! నిధ్యానం ఇక్కడలేదు !—

షేర్ — జీవనమరణ సమస్య ? — మార్గం ! — మామా ! దేనికా మార్గం? ప్రాణాలు రక్షించుకోడానికా ?

మీర్జా — ఔను. నీవు నీకుటుంబాన్ని వెంటబెట్టుకొని ఈ ఆగ్రానుంచి ఈక్షణం పారిపోవుట ఒక్కటే మార్గం. పులిని, ఏనుగును, మావటివానిని నిమిత్తమాత్రంగా చేసిపన్నిన గూఢ తంత్రాలన్నిటిలోను అతడు విఫలుడయ్యాడు. తుదకు సంగ్రామంచేత నీకు విస్పష్టంగా చెప్పించికూడా విఫలుడయ్యాడు. ఇక అతడు విఫలుడు కావదలచుకోలేదు ఈ ఆగ్రానుంచి నీవు ఎప్పుడు ఎక్కడికి పారిపోతావోఅని ముందుగానే అనుమానపడి, వలసిన కట్టుబాట్లన్నీ అమోఘంగా అతినిర్దాక్షిణ్యంగా చేయించివుంచాడు, షేర్‌ఖాన్ ! ఈక్షణంలో ఈ ఇల్లేకాదు, ఈ ఆగ్రా మహానగరమంతా నీపాలిటి అఖండ కారాగారంగా నిర్మాణమైవుంది. అయినప్పటికీ, ఇక రాత్రివేళ — తప్పించుకొనిపోవుటకు అవకాశంవుంది. నాయనా! వెంటనే వెళ్లిపో ! ఇదే నా హితోపదేశం. పొద్దుపోయింది. ఇక నాకు అనుజ్ఞ !—(మీర్జా నిష్క్రమణం)

షేర్ —(రోషక్రోధాలు ముప్పిరిగొంటున్నవి) ఏమేమీ ! లోకములో ఇంతటి దైన్యము ఇంతటి దౌర్జన్యము నిజముగానుండునా ?

సీ. నాపాలి బందిఖానా చేసెనా కాదు
 ఆ నీచబుద్ధి నాగ్రానగరిని ?
పరసతీవాంఛ కళంగ విహారమా ?
 తన సతీరక్షకు దారిసున్న ?
ఆతతాయికి ఫలం బాయు వారోగ్యమా ?
 శిష్టుకు బహుమతి చీకు చింత ?
కత్తికోత కసాయి నెత్తిం బువ్వుల వాన ?
 గొరియల మెడల కత్తెరల బోన ?

పుడమి వైఖరి యిదేమో? నే పొరబడితినో?
తారు మారయ్యెనో సత్య తత్త్వమవని?
అడవిచూడంగ వీరసింహము సివారు
గ్రామములు చూడ దొంగకుక్కల బజారు!

ఈ తారుమారు అసహజం. ఇదిదారుణం. ఔను (అంటూ వుండగా మెహెర్ ప్రవేశం) మెహెర్! నా ఖడ్గం ఇటు తే!

మెహె—అదేమి?—ఎందుకుస్వామీ?

షేర్—ఈక్షణం జహంగీరు వద్దకుపోయి ఈసమస్యను భయంకరంగా పరిష్కారం చేసుకొనివస్తా.

మెహె—స్వామీ! తెలిసికూడా మళ్ళీవెడతారా!?

షేర్—ఔను!

మెహె—వద్దు వద్దు స్వామీ! మళ్లీ ఏదైన ప్రమాదం వస్తుంది.

షేర్—రానీ! నీకు మరీమంచిది. అప్పుడునీవు నిరాటంకంగా భారతసామ్రాజ్ఞివి కావచ్చు—

మెహె—నాథా!!!—భరించనమా!

షేర్—కాదు-ఇది జీవన మరణసమస్య. మనస్ఫూర్తిగా చెబుతున్నా-బ్రతుక వలె నను అభిలాష నాకులేదు.

మెహె—ప్రాణపతీ! నేను ఇంతవిపరీతంగా మాట్లాడుతున్నారేం?

షేర్—మెహెర్! ఎటుచూచినా ఒక్క టేదృశ్యం-మృత్యువు! ఎటువిన్నా ఒక్కటే ధ్వని-దాహాహాకారం! కేవలం ఈ దృశ్యాన్ని చూస్తూ ఈ భయంకర ధ్వనిని ఆలకిస్తూ విభ్రాంతుడనై విగతచేష్టుడనై యెంతకాలం పడివుండాలి?—

మెహె—అటులైన నాథా! అందరం ఇప్పుడే వెళ్ళిపోదాం. మనకు అసమ్రాట్టు వద్ద ఉద్యోగమేవద్దు. నామనవి ఆలకించండి, ప్రాణేశ్వరా!

శా. ఆ దుష్టాత్ముని తుచ్ఛ మోహకలుషవ్యాసక్త నిశ్వాసమే
యే దేశంబులు ప్రాకిరాఁగలుగునయ్యో దేశముల్ జేరి, యె
ట్లో, దారిద్ర్యమొ? కల్మిరో? కలిరొ? గంజో? కష్టమో?
సౌఖ్యమో?
యేదో రీతిని బొట్టబోసుకొనలేమే నాథ! పోదాము! రా!—

షేర్—కాదు, మెహెర్ ! విపత్తుకువెరచి వెన్నుచూపుట నాపద్ధతి కాదు. నేనే ఎదురేగి దానికి స్వాగతమిస్తా. మరణము తప్పదా ?—మరణింతును. అదియు నీకొఱకే (గాద్గదికంతో) మెహెర్ ! నీకోసం మరణించుట కూడా ఒకసుఖమే. అదీ గాక, చెప్పదుగా ?-వద్దు-కాదు-చెబుతా-మెహెర్ ! కావలెనని మరణంకోసం నేనే వెతుకుతున్నా.

మెహె—ఎందుకు స్వామీ ? !

షేర్—ఎందుకా ? నామీఁద నీకు ప్రేమ ఉండజాలదని గ్రహించడం చేత—

మెహె—ఎంతమాట ! ఎంతమాట !—నాథా !—నాథా !—

షేర్—ఔను. మెహెర్ ! ఇన్నాళ్ళూ నేను ఒక అగాధ స్వప్నంలో ఉన్నాను.

సీ. అల జహాంగీరు షాహంషాహ మహిషివై
రాణింపఁదగిన నీరాణయేడ !
ఊరు పేరులు లేని షేరుఖానుని యింట
నిష్ప్రచ్ఛరమ్మైన నీల్గులేడ ?
మేలు మంజి ముత్యాల తెరలుగట్టిన తూగు
టుయ్యాలలందూగు యోగమేడ !
జీర్ణాంశుకములతో జీరుకాడుచు సదా
పర్ణశాల వసించు ప్రాప్తియేడ ?
తెంగలుగద్దె నధిష్ఠించి, జగతికన్ను,
మెరుపు మెరుగులతో మిరుమిట్లు గొలుపఁ
గలుగు మణిఁదెచ్చి మసిపాతఁ గట్టినాడ !
లోభి ప్రేమకు డగరాని లోతు కలదె ?

మెహె—(వింటూ) స్వామీ ! స్వామీ ! ఈవిధంగా ఎన్నడైనా అన్నానా నేను ?

షేర్—అనలేదు. అనకపోయినా నేను ఊహించుకోవాలి. కాని ఆ ఊహ నాకు కలుగలేదు. మా నవ్యకృతి, అర్థం చేసుకోవాలనే విషయమే నాకు స్ఫురించలేదు. ఎందుకంటే, మెహెర్ ! నా ప్రేమ కనిగ్రుడ్డి-విని చెవుడు !

మెహె—స్వామీ ! నా ప్రేమదేవతా ! క్షమాకరో ! క్షమాకరో ! (పాదాల మీద పడుతుంది).

షేర్—కాదు-మెహెర్ ! తప్పు నీదికాదు. నాది ! ఏ సుందరిని పత్నిగా బడయుటకై జహాంగీరువంటి చక్రవర్తి పిచ్చివాడై తిరిగెనో, ఆమెను ఈ దౌర్భాగ్య

షేర్‌ఖాను పెండ్లియాడుట అగ్నితో మిడత చెలగాటంగాక వేరేమున్నది? మెహర్! ఇక వెడతా! ఏమిటంటే, నీవంటి అమూల్యరత్నం ఇంకొకనికి అనాయాసంగా లభిస్తే, ఆ రత్నానికి విలువవుండదు. కాబట్టి అత్యమూల్యాన్ని ఈ భీకర కరవాలానికి అతడు అర్పించుకొనిన అనంతరంనిన్ను పరిగ్రహించుగాక! (పోతూవుండగా)

మెహ—(కాళ్లకు అడ్డపడి) వద్దు! ఆగండి! స్వామీ—

(షేర్‌ఖాను విదిలించుకొని వెళ్లతూవుంటే సంగ్రామసింహుడు ప్రవేశం)

సంగ్రాం—ఆగు షేర్‌ఖాన్! ఆగు! నీమృత్యువు నీయింటికే వచ్చినిల్చుంది. అంతదూరం పోనక్కరలేదు. (కత్తిదూయుచు)

ఉ. మృత్యువు మృత్యువోయనుచు నెంతయు నీవటు దేవురింపగా
భృత్యుని కోర్కెదీర్ప దయబెంచి జహాంగిరు నన్నుఁబంపె! నీ
మృత్యువు చూడు కట్టెదుటనే నిలువంబడె! కమ్మి స్వర్గ సాం
గత్యము! అప్సరోవరల కౌఁగిలి! రాయిక! రమ్ము కాలికా!

షేర్—(కత్తిదూయుచు) ఓరీ! అభిమానహీనా!

చ. హితులగువారియిండ్లఁబడి, యెంగిలికంచము చుట్టుబడ్డ యా
మెతుకులు నోటితో గతికి, మెందుగ వాలముఁద్రిప్పి, ముట్టె ను
ద్ధతిఁ బయికెత్తుచున్ శ్రవణదారుణగానము చేసినంతనే
క్షితిగలదొంగకుక్కలను సింహములందురె? గ్రామసింహమా!

మెహ— ఇట్టి గులామును చంపుటకు మీ వీరఖడ్గము కావలెనా? నిలు హంతకా! నిలు!

(బాకుతీసి మెహెర్ సంగ్రామింమీదికి లంఘిస్తుంది. షేర్‌ఖాన్ ఖడ్గహస్తుడై అతన్ని ఎదుర్కొంటాడు. సంగ్రాం ఈలవేస్తాడు. పక్క తెరలగుండా హంతకసమూహం వచ్చిపడుతుంది. సంకులసమరం, లైలాప్రవేశం. లైలా మెహెర్లు బాకులతో పోరాడుతారు. షేర్‌ఖాను చాలామందిని తనకత్తికి బలిపుచ్చుకుంటాడు. ఇకవూరుకుంటే లాభం లేదని సంగ్రాంసింగు తనపిస్తల్ తీస్తాడు. బాగా గురిపెట్టి షేర్‌ఖానుమీద పేలుస్తాడు. షేర్‌ఖాన్ 'అల్లాహో అక్బర్!' అంటూ అరిచి వెంటనే హతజీవుడై పడిపోతాడు. "స్వామీ, స్వామీ" అంటూ మెహెరున్నీసాయూ, "బాబా! బాబా!" అంటూ లైలాయూ బిగ్గరగా అరుస్తూ షేర్‌ఖాన్ శవంమీదపడి యేడుస్తూవుంటే, వాళ్లిద్దర్నీ మిక్కిలి బలాత్కారంగా లాగి, పోటగుర్రాలకుక్కి, కాళ్లూచేతులూ కట్టివేసి మోసుకొని పోతూవుండగా
(తెరవెమ్మదిగా వాలుతుంది)

అంకం రెండు
దృశ్యం ఒకటి

(ఆగ్రా మహల్లోపం)

మెహ—లైలా ! ఒకసారి రానాదగ్గరికి. (లైలాకు ఉత్సాహంలేదు) ఇకనీవే నాసర్వస్వం.

లైలా—అమ్మా !

మెహ—లైలా! క్షీణచంద్రునివలె నీముఖబింబం రానురాను కళాహీనం అవుతున్న దెందుకు ?

లైలా—నీకు తెలియదా ? అమ్మా ! ఈ మహల్లోకి అసలు ఎందుకువచ్చావు ?

మెహ—రాకుండా తప్పించుకొనే ఉపాయం కనపడలేదుగదా.

లైలా—విషంత్రాగి చావటానికికూడా ఉపాయం కనపడలేదా? అమ్మా! బ్రతుకు మీద నీకింత మమకారం వుందని నేననుకోలేదు. ఎవడు నాకన్నతండ్రిని నిష్కారణముగ హత్యగావించెనో ఆకసాయి ఆకిరాతుడు ఆపాషాణ అయధికారమదమత్తు---

మెహ—లైలా ! లైలా ! ఆగు.

లైలా—నేనాగను. ఇక ఆగలేను. దినదినము మంటలు ఎగదోస్తున్న ఈ అంతర్జ్వాలను ఇక ఆపలేను. ఆ జహాంగీరు నాతండ్రిని దొంగపోటున అర్ధరాత్రివేళ ఏకాకిని చేసి దారుణహత్య గావించెనను వార్త భారతఖండమంతా ప్రతిధ్వనించేటట్లు మేఘగర్జనతో ఘోషిస్తా. నానాలుకలోశక్తి నిల్చియుండునంతకాలం కోదోంకరాళమంతా నా రొదతో నిండి నిక్షుభిత మయ్యేటట్లు ఘోషిస్తా. ఆ హంతకుని కళంక మషీమాలిన్యంతో ఆకాశమంతా కరాళకాళిమచ్ఛటాపటలమయ్యేదాక ఘోషిస్తా !

మెహ—బేటీ ! భర్తను పోగొట్టుకొన్నా ! ఈమహలులో ఇట్టిప్రసంగం ఇంత నిర్భీకంగా ఇంత బహిరంగంగా నీవుచేస్తే నిన్నుకూడా పోగొట్టుకొని నే నేంచేసేది ! తల్లీ !—

లైలా—అంటే ! పాదుషా నన్నుకూడ హత్యచేస్తాడా ! చేయనీ ! నేనువణికే దాన్నికాదు. నీవలె ప్రాణంకోసం ప్రాకులాడే దాన్నికాదు. చూస్తా ఎవరాపుతారో ! అమ్మా ! రాయిక్కడనుంచి పోదాం !

మెహ—లైలా ! అనుజ్ఞలేదుగదా !

లైలా—అనుజ్ఞ ఎవరిది ? ఎందుకు ? మనము ఖైదీలమా ?

మెహ—ఔను బేటీ.

శైలా—ఏమి అపరాధంచేశాం?

మెహె—తెలియదు.

శైలా—(కోపంతో) అమ్మా! నీవుబలాత్కారంచేతనే ఇక్కడికివచ్చావు. అంతవరకు నాకర్థమైంది. మరి, వచ్చి నాలుగేండ్లు కావస్తున్నది. ఇంతవరకు నీవు ఒకనాడైనా ఈచెరనుండి విముక్తురాలవగుటకు యత్నమంతలేశమూ చేసినట్లుకూడ నేను చూడలేదు. యథావిధంగా, కులాసాగా, ఈ ఆగ్రాయే మనబర్ద్వానన్నట్లుగా ఈమహలే మన ఇల్లన్నట్లుగా కాలక్షేపంచేస్తున్నావు. నిజంచెప్పు. అసలుయిక్కడనుంచి నీకు పోవాలని వుందా-లేదా?

మెహె—వుంది.

శైలా—ఉంటే సమ్రాజ్ఞి జోధపురీబాయి ద్వారా అనుజ్ఞకోసం ఎందుకు ప్రయత్నం చెయ్యవు?

మెహె—సమ్రాట్టు అనుజ్ఞ ఈయరు.

శైలా—తప్పక యిస్తాడు-నేనంటున్నా! ఇచ్చితీరుతాడు. నీవు ప్రయత్నంచేసి చూస్తేకదా! చెయ్! చేస్తావా?

మెహె—చేస్తా.

శైలా—అయితే ఆకష్టం నీకేమీవద్దు. నీవిముక్తిని సాధించుకొని వచ్చే బాధ్యత నాది. నేనే వెడతా. ఆ సమ్రాట్టు ఎందుకు ఈయడో చూస్తా. పోనీ. (నిష్క్రమణం)

మెహె—వద్దు నీవువెళ్ళవద్దు! బేటీ! బేటీ!_ ఆతడు వంచకుడసుమీ_విను_బేటీ!

మోతీ—(కానుకల పళ్లెరంతో ప్రవేశం) అమ్మా! ప్రభువులవారు ఈసారి మరీ మరీ చెప్పుతున్నారు ఈకానుకలు మీరు తప్పకుండా స్వీకరించాలట! తల్లీ! రాజులు మహారాజులువచ్చి వంగివంగి సలాములుచేసి ఎన్నెన్నో కానుకలు ఇస్తే క్రీగంట చూచి చూడనట్టుండే ప్రభువుకు, ఇన్నాళ్లకు కలిగింది కానుకలంటే ఆసక్తి-ఇంకొకరికి పంపించడమంటే ఇంకా ఆసక్తి-తప్పకుండా స్వీకరించండి అనిచెప్పడమంటే మరీ మరీ ఆసక్తి-

మెహె—(కానుకల పళ్లెరాన్ని అమాంతంగా పక్కతోసి) ప్రలాపినీ! నోరుకట్టిపెట్టు! ఇంకొకసారి నీవిచటికివచ్చినా నీప్రభువుపేరు ఉచ్చరించినా-జాగ్రత! - పో! పోతావా? లేదా? ఊఁ- బేటీ! బేటీ!

మోతీ—అమ్మా! భారతసామ్రాజ్యలక్ష్మి తనకుతానై వచ్చి పడుతుంటే కాదని కాలదన్నుకుంటావా? ఆ ప్రభువులవారికి మీమీద ఎంతప్రేమ? - ఎంత.

(మెహెర్ మోతీని బలవంతంగా నెట్టివేస్తుంది)

మెహె—ఎట్టి దుస్థితి వచ్చిందినాకు!

దృశ్యం రెండు

(ఆగ్రామహల్లో వీధి-వంది మాగదులు ప్రవేశం)

వంది—(శంఖం శంకేతం) వచ్చిందిరే వచ్చిందిరే! తురుష్క రాజ్యంతునుచుకుపోయే తుఫాను వచ్చింది !

మాగ—క్యాహువా ?

వంది—ఆగ్రాహంతా గడ్‌బడా హుండ్కే పోతుండాదిరే !

మాగ—క్యాహువారే !

వంది—సమ్రాట్ పెద్దకొడుక్కు యువరాజ్ ఖుస్రూసాబ్-హద్దైదెండా పోతాడురే !

మాగ—హావకేమీక ?

వంది—తండ్రిమీద ! !

మాగ—ద్రోహం ?

వంది—హాం- తండ్రీకీ పట్టి హాజానుత్ సేసీ, తనీ సమ్రాట్ కావాలా అని తయ్యార్నే వుండాడ్.

మాగ—అరే ! తండ్రికీ భక్తి వుండగా కొడుక్కు హింతపని సేస్తాడ్ !

వంది—అరె ! పెళ్లాన్కీ భక్తి ఉండగా హింకొక్కి పెళ్లాన్కీ పట్టాలీఅని తండ్రి వుండాలే తయ్యార్నే ?

మాగ—సచ్ హై ! తండ్రిహిల్గా! కొడుకుహిల్గా! ఖుగర్-వందీభాయ్ ! ఓ ఖుస్రూసాబ్ అచ్చా ఆక్మీకెర్కే హం సునారే !

వంది—హై-మగర్-రాజ్యం హోక్టే రండీ హోక్టీ హెంతా అచ్ఛా ఆద్మీకైనా పట్టి బుచ్ఛా ఆద్మీ కర్ దీహై

మాగ—రే ! హిప్డా గ్యాపక్ వస్తాకేహాకీ హోక్టీ రహస్యం. ఓ గ్రాంషింహాం వుండాడే వాడ్కే ఓ యువరాజాకూ సాలాసార్తు మూలాఖాత్ హైంది. పాన్కీ హిద్దర్కీ హేమేమో రాత్‌దిన్ గుస్‌గుసా గుస్‌గుసా సేస్తూవుంటే మన్కీ పెళ్లాం మోతీబాయ్ నూసిచెప్పింది.

వంది—అహా ! ఓ షున్కుంవాడు తోక హిల్గా ఫిరాయించింది !

మాగ—రే ! రే ! ఊస్పర్ ఏ దేఖో ! ఓ గ్రాంషీహం ఔర్ యువరాజా ఖుమార్సాబ్ బాత్ కర్తే కర్తే ఇదరీ ఆరై. చల్‌రే చల్.

(ఇద్దరూ నిష్క్రమణం)

(ఖుస్రూ, సంగ్రాం — మాట్లాడుతూ ప్రవేశం)

సంగ్రాం — యువరాజా! వెనకటి మాటలు మోదించవలసిన అగత్యం లేదు. అపాత్రులైన తండ్రులను తొలగించి తన యువలు తామే సింహాసనం అధిష్ఠించుట అన్ని దేశాల్లో అన్ని మతాల్లో పరిపాటియైన ధర్మం.

ఖుస్రూ — కావచ్చు కాని నా మనస్సు అంగీకరించటం లేదు.

సంగ్రాం — ఈ మహాపుణ్య కార్యంలో దేశమంతా మీ పక్షం వహించడానికి సిద్ధంగా వుంది. ఎందుకంటే ప్రజలందరికీ మీమీద భక్తికి అనురక్తికి అంతూపొంతూ లేదు. అన్నిటికంటె ముఖ్యంగా ఆ షేర్ ఖాన్ వంటి సింహబలుణ్ణి చించిచెండాడిన ఈ గ్రామ-ఈ సంగ్రామసింహుని భీకర కరవాలం మీ సేవకోసం ఎప్పుడెప్పుడా యని తహతహలాడి పోతుంది.

ఖుస్రూ — మంచిదే కాని, 'పితృద్రోహి' అనే పేరు చరిత్రలో ఆచంద్రార్కంగా స్థిరపడి పోతుంది.

సంగ్రాం — చరిత్ర! — ఆ చరిత్ర వ్రాసేవాళ్లకు తలో జాగీరు తలోక రాజా బహద్దరు తగిలిస్తే 'పితృద్రోహి' కాస్తా 'పితృభక్తి' గా సవరించి వ్రాసేస్తారు.

ఖుస్రూ — సంగ్రాం! తండ్రిభయం ప్రజలభయం చరిత్రభయం నాకు లెక్కలేదు కాని మహాసేనాపతి — ఆ యోధపితామహుడు — మహాబత్ ఖాన్ — అతను అడ్డువస్తాడేమో అనే భయంతో అచలా విచలం అయిపోతున్నా!

సంగ్రాం — అతని పేరుచెప్తే నాకూ గుండె దడగానే వుంటుంది. కాని, ప్రభూ! అతను మీకు అడ్డురాడని నా అంచనా. ఎందుకంటే యితడు పుట్టుకచే హిందువు. స్వరాజ్ఞి జోధపురిబాయి కొడుకులు కావడంచేత మీలో వున్నది హిందూరక్తం. కాబట్టి అభిమానం అతడికి తప్పకుండా వుండితీరుతుంది.

ఖుస్రూ — మహాబత్ ఖానుకు హిందూ ముస్లిం పక్షపాతం లేదు. అతను రాజ్య పక్షపాతి — క్రమపక్షపాతి.

సంగ్రాం — కానీండి. ప్రజలంతా మీ పక్షాన్ని వున్నప్పుడు, మహాబత్ ఖానువంటి వాడుకూడ తోకముడుచుకొని పోవలసిందే.

ఖుస్రూ — పట్టి మందలాంటి ప్రజ ఏంచేయగలదు? సైన్యంఅంతా అతని చేతిలో వుంది. ఆ సైన్యంఅంతా అతణ్ణి దేవుడిగా పూజిస్తుంది.

సంగ్రాం — అయితే-యువరాజా! గొప్ప ఆలోచన మెరుపులాగ మెరిసింది బుర్రలో.

ఖుస్రూ — ఏమిటది?

సంగ్రాం—సమ్రాట్‌కంటే ముందుగా మహబత్‌ఖానే అంతరించాలి !

అంటూవుండగా అచటికే వస్తూవున్న మహబత్‌ఖాను దూరంగా సంగ్రాం కంటికి ప్రత్యక్షం అవుతాడు. సంగ్రాంకు వణుకుప్రారంభమైంది. మహబత్ ప్రవేశం.

సంగ్రాం—(వణుకుతూ) హిహిహి ! మహబత్‌ఖాన్‌జీ ! సలాం ! సలాం !

మహ—సంగ్రాం ! యువరాజుతో ఏమిటి చెబుతున్నావు ?

సంగ్రాం—హిహిహి !

మహ—సంగ్రాం !—నాప్రశ్న ?—

సంగ్రాం—హిహిహి ! అంటే-మరి-యువరాజువారికి మహారాష్ట్ర అప్పడాలంటే చాలాయిష్టం. అవి చేయించిపెట్టమని నాకు ఆజ్ఞయిచ్చారు. ఎందుకంటే నాది మహారాష్ట్రదేశమేగా. ఆఅప్పడాలపిండిలో కాస్తంగయింగువ వేసి, ఖోరాసానీ వాము చల్లి—

మహ—నీ కువృత్తి ఆదేశాలేలు !—

సంగ్రాం—హిహిహి

మహ—ఆవృత్తి విడిచి కువృత్తిలోనికి రాకుండావుంటే ఈసామ్రాజ్యం ఇంకా ఎంత సుఖపడేదో !

సంగ్రాం—హిహిహి !

మహ—సంగ్రాం !—నేను మొదలు ఈ యువరాజుతో నీవు ఎప్పుడు ఎక్కడ కనపడినా ఈ మహబత్‌ఖాన్‌వల్ల అక్కడనే నీకుమృత్యువగ్నవం ! నేటికి క్షమించి విడిచి పెడుతున్నా !—ఇకపో లోకముకుముకాని.

సంగ్రాం—హిహిహి !—

మహ—నాఆజ్ఞ వినపడలేదా !

సంగ్రా—హిహిహి !—(అంటూ నిష్క్రమణం)

మహ—యువరాజా !

ఖుస్రూ—దాదా !

మహ—మిత్రద్రోహచిత్తం మానండి.

ఖుస్రూ—మానను ! మానజాలను ! అసంభవం ! నాస్నేహితులతో ఒట్టుపెట్టుకున్నా.

మహ—ఇంతటిపట్టుదల యెందుకు కలిగింది ? మీ తండ్రిగారు మీకు ఏమిద్రోహం చేశారు ?

ఖుస్రూ—నాకుకాదు-నాకన్నతల్లి జోధపురీబాయికి చేస్తున్నాడు ద్రోహమంతా.

మహా—అర్థమైంది. కాని—

ఖుస్రూ—సేనాపతీ! నీవేమన్నావనకే! నా ప్రయత్నం కొనసాగించితీరుతా! కన్నతల్లి వాళ్ళం నలుగురు కొడుకులం కంటియెదుట నుండగా, తనకు జీవిత మధ్యాహ్న కళ దాటిపోవుచుండగా, నేటికి దురంత వ్యసనలోలుడై, ఒక భర్త నిండుప్రాణం తీసి ఒకభార్యను బలాత్కరించుటకై పన్నాగములు పన్నుతున్న ఈ తండ్రి నాకు జన్మదాతయే అగుగాక—

మహా—మీ ఆశయం కళంకరహితం—కాని, మీ ఆచరణ—

ఖుస్రూ—వద్దు-అడ్డుచెప్పవద్దు. దాదా! నీకు ప్రభువు తర్వాత ప్రభువును నేను. శిష్య వాత్సల్యంతో సంగ్రామ విద్యనంతయు నాకు నేర్పిన గురుదేవుడవు నీవు. కాబట్టి ఈ విషయంలో నీ సహాయాన్ని కూడా అర్థిస్తున్నా. అదిగాక నీవు పుట్టుకచే హిందువుడవు. నా తల్లి కూడ పుట్టుకచే హిందువు. ఆ అభిమానం—

మహా—యువరాజా! ఆ ప్రసంగం అనుచితం. అప్పుడు 'రాం' అన్నాను ఇప్పుడు 'రహీం!' అంటున్నా. కాని 'రాం' అని పిలచినా 'రహీం' అని పిలచినా ఓ అని పలికేవాడు ఒక్క దేవుడని నా విశ్వాసం.

ఖుస్రూ—పోనీ! నన్ను చూచి సహాయం చెయ్ దాదా!

మహా—నా బొందిలో జీవం వుండునంతవరకు ఈ సామ్రాజ్యంలో ఏట్టి అంతఃకలహం తలయెత్తినా నేను సహించను.

ఖుస్రూ—మహబత్! నీ అధికార ప్రదర్శనం నేనూ సహించను. నీవు వీరాధివీరుడవే కావచ్చు. యీ మొగలు సామ్రాజ్యాన్ని కంటికి రెప్పగా కాపాడుతున్న ప్రచండ ఖడ్గహస్తుడవే కావచ్చు. కాని నేను ప్రభుపుత్రను-నీవు సేవకమాత్రుడవు ఇది మొగల్ సామ్రాజ్యం కాని మహబత్ ఖాన్ సామ్రాజ్యం కాదు.

మహా—పేరు మొగలు సామ్రాజ్యమే కాని ప్రజలంతా భారతీయులే యనువిషయం మరవకండి. ఈ సామ్రాజ్యాన్ని మహమ్మదీయుడు పాలింపనీ, హిందువుడు పాలింపనీ, లేక ఏ ఖండాంతర జాతివచ్చి పాలింపనీ, ఈ నేల మీద ఆనాదినుండి సుప్రతిష్ఠితంఅయి వున్న సద్ధర్మాలు ఏమికలవో, ఆ ధర్మాలను అనుష్ఠించి పాలించు నంతకాలం ఆరాజు ఏదేశస్థుడైనా, ఏమతస్థుడైనా తనరాజేయని పూజించుట భారతీయుని స్వభావం.

ఖుస్రూ—అధర్మాలు అతిక్రమించుటచేతనే నా తండ్రి అపరాధి అయ్యాడు.

మహా—ఆ అపరాధాన్ని మాపుటకు మీరూ అపరాధులు కాబోతున్నారు.

ఖుస్రూ—నాది అపరాధం కాదు—ప్రజాహితమైన కార్యం. ఆ మెహరున్నీసా ఎడల నా తండ్రికిగల అగాధ అనురాగ వ్యసనం నీకు తెలుసు. అయినా, కేబట్టుకొండ

నాతండ్రి నిదురించుటకల్ల. అనంతరం రాజ్య సర్వస్వం ఆమెచేతికి నప్పగించి తాను వ్యసన డోలికా మాలికలలో మైమరచి నిద్రించుట నిశ్చయం. దాదా! నీకంటె చిన్నవాడ్ని కాని నాతండ్రి ప్రకృతి నాకు తెలుసు. భవిష్యత్ చెబుతున్నాను విను! ఈ భారతసామ్రాజ్యం యికనుండి నడుపుకత్తె సామ్రాజ్యం కాబోతుంది.

మహ — కానియ్యండి యువరాజా! నేటిఖడ్గములు అనాథ యిద్దుబాకునా?

ఖుస్రూ — దాదా! నీవు యోధుడవేకాని రాజనీతిపరుడవు కావు.

మహ — రాజనీతి! — యువరాజా! భాషలో అనేక పదాలు మోసగిస్తూ యుంటాయి. రాజనీతి అనే ప్రత్యేకమయిన వింతనీతి ఒకటివుందని అదిలేకపోతే ఈసామ్రాజ్యాన్ని పేకముక్కలు పేర్చిన మేడలవలె గుభిల్లున కూలిపోవునని. చిన్ననాటినుంది మన చెవులలో మారిపోతారు రాజ్యాంగ కర్తలు. కాని రాజ్యము ప్రపంచమే - రాజులు మనుష్యులే - నీతిఒక్కటే - సత్యం - అహింస! యువరాజా! అప్పుడప్పుడు కొన్ని ప్రశాంతసమయాల్లో ఒక అశరీరవాక్కు నాచెవులో చెబుతూవుంటుంది. యేమనగా

సీ. రక్తదాహముగొన్న రాకాసి యొక్కతె
మొగలాయి నగరులో మొగముచూప
తండ్రులు, తనయులు, తమ్ములన్నలు దారం
తద్వేష కంపన దద్దరిల్ల
అన్యోన్య కలహంపుటగ్గి కొంపలు ప్రతి
ధ్వనిత ఘాంకృతుల వక్త్రములు తెరువ
బొబకు నాటి, యక్బరు బెంప, సొంపారి
నట్టి ఈసామ్రాజ్య మగ్గిగలియ

భరతఖండంబు దిక్కరి పాడువడుచు,
కాచుకొనియున్న దొంగ కుక్కలకునెల్ల
తలుపు తెరిచిన యిలువోలె దారియొసగు
నంచు వినిపించు గగనవాక్యంబు, నీవు
సార్థకము సేయకయ్య! అనర్థమయ్యె.

దృశ్యం మూడు

(ఆగ్రామహల్లో-మెహరున్నిసా ప్రవేశం)

మెహ— తుదకు నావిముక్తికి వచ్చింది అనుమతి. కానియిప్పుడెచ్చటికిపోవుదును? తండ్రి దగ్గరకా? బర్ద్వాన్ కా? ఎవరున్నారు?— లేరు. లేకున్నమానె పోవుదును. యీ మహలులో యింక ఒక్కక్షణమైన ఉండరాదు— ఉండకూడదు ఉన్న కొలది నాహృదయమే పరమశత్రువై నన్ను ప్రతిఘటించునేమో! వ్యసనదేవతా నృత్యరంగమయిన యీ అంతఃపురము నాకు దేహదౌర్బల్యాన్నే కాదు, బుద్ధిసాంకర్యాన్నిగూడ సంఘటిస్తుందేమో! ఛీ! కుటిలబుద్ధి— గులామీప్రకృతి! ఔను ఇక ఒక్కక్షణమైన ఇచట నుండరాదు, ఉండరాదు. పోయెదను— దేనికో!-ఎచటికో_ఎట్లో-పోయెదను!

మోతీ—(ప్రవేశించి) అమ్మా! సమ్రాజ్ఞి జోధపురీబాయిగారు వస్తున్నారు.

మెహ—సమ్రాజ్ఞియా? స్వాగతం అనిచెప్పు!

(మోతీ నిష్క్రమణం, అద్దంలో చూచుకుంటూ మెహర్ తనవేషం దిద్దుకుంటుంది, ఇంతలో జోధపురీబాయి ప్రవేశం, -ఆమెకు మెహర్ బందగి చేస్తుంది. మెహర్‌కు ఆమెకూడ బందగిచేస్తుంది.)

జోధ— మెహరున్నిసా! నీకుఒక శుభవార్త చెప్పటానికి వచ్చాను. కానినీఈతనన్నా హించూస్తే ఆవార్తయిదివరకే నీకుతెలిసిందని గ్రహించుకుంటున్నా.

మెహ—ఔను సమ్రాజ్ఞీ. నావిన్నపము ఇన్నాళ్ళకు సఫలమైంది.

జోధ—మెహర్! కన్యాసహితవై ఇకనీఇచ్ఛవచ్చిన చోటికి పోవచ్చు.

మెహ—ఈవార్తను స్వయంగా చెప్పటకు శ్రమఅనుకోకుండా వచ్చిన మీ ఔదార్యానికి నాకృతజ్ఞతను ఏవిధంగా చూపించాలో తెలియకుండావుంది.

జోధ—మెహర్! ఒకప్రశ్న అడుగవలెనని అనుకొంటున్నా.

మెహ—అవశ్యం.

జోధ—నీకు రాణివికావలెనని ఉన్నదా?

మెహ—క్షమించండి. నాకు ఏమికావలెననియులేదు. తిన్నగాతిరిగి బర్ద్వాన్‌కు పోవలెనని మాత్రంవుంది.

జోధ—మెహర్! నీవుకాదలచుకొంటే రాణివి కావటం ఒక్కక్షణం. రాణి అంటే సామాన్యరాణికూడా కాదు—రాణీమోంకీ రాణి! భారత్‌కీ అధీశ్వరి! ఏపదవి ఇన్నాళ్ళూ నాకు ప్రాప్తమైవుందో ఆ పట్టమహిషీత్వం మెహర్! పదునాల్గేండ్లకిందట సమ్రాట్ నీయందు ఎంతప్రేమగాయుండెనో నేడుకూడ అంతేకాదు—అంతకంటె ఎక్కువగాకూడ ఉన్నాడు. ఆసమ్రాట్టు, అతని అఖండసామ్రాజ్యం, రెండూ నీకొంగు

ఒడిలోకి తమంతతామే నడిచివస్తున్నవి. ముడివేసుకుంటావో! పారవేసుకుంటావో ! అనుమానాంతరనిర్ణయం నీభ్రూకుటీ విక్షేపణ సందర్భ ఒక్క భంగిమమీద-నీనాల్కకొనయందలి ఒక్క అక్షరంమీద తేలియాడుతుంది. ఏమిటి ఆలోచిస్తున్నావు ?

మెహె—ఆలోచన ఏమనగా లోకప్రసిద్ధుడైన అట్టిభర్తను, సకలసంపత్కరమైన అటువంటి సామ్రాజ్యాన్ని మీఅంతటమీరు నావంటి పరస్త్రీకి ఇంత అయాచితంగా ఇంతఅనాయాసంగా, అర్పించుకొనే అసాధారణ ఔదార్యం యెక్కడైనావుందా ?

జోధ—మెహెర్! నేను హిందువును. నాహిందూజాతి స్త్రీలకు జన్మసాఫల్యం పతిసేవ, పతిభక్తి, పతిఆనందం. అట్టిసమ్రాట్టు, ఇట్టి సామ్రాజ్యం, నాఅరిచేతిలోవున్నా నాఆశలన్నీ యిక్కడలేవు—అక్కడవున్నవి—చెప్పు ! మెహెర్ ! నీనిర్ణయమేమిటి ?

మెహె—నహీ సమ్రాజ్ఞి ! మైసమ్రాజ్ఞి నహీహోనాచాహ్తీ.

జోధ—మంచిది. ఇంకాబలవంతము ఏమియులేదు. నీ హృదయంలో నన్ను గూర్చియిట్టి సంకోచములేకుండ నాఅంతనేనువచ్చి నాహృదయాన్ని నీకువెల్లడించాలంటే ప్రొద్దుపోయింది ఇకవెళ్తా !

(జోధపురిబాయి నిష్క్రమణం)

మెహె—రాణీయోంకీరాణి ! భారత్ కీ అధీశ్వరి ! ఈ తలంపులో ఏపైశాచిక శక్తియుందోకాని అపాదమస్తకంనన్ను భూకంపంవలె వుద్రూత లూగిస్తున్నది. ఛీ ! దారుణదురంతపాతకం !— కాని తేరి పారచూచుకొంటే నాభావిజీవితానికి గమ్యస్థానమేమిటి ? నిష్ఫలరోదనం—నిరంతరదారిద్ర్యం ! —ఛీ ! ఈవిచారణమే యింతఅనర్థానికి కారణం. ఔను వద్దు. మెహెర్ ! నిన్ను నీవే మోసగించుకుంటున్నావు ? జాగ్రత! జాగ్రత ! అబ్బా ఈగది ఇంతవేడెక్కిందేం !—హ్ ! (అటూ యిటూ తిరుగుతుంది—లేస్తుంది, కూర్చుంటుంది) ఎక్కడైనా మనుష్యులోకండేని ఆత్మలుంటాయా ? ఉండకపోతే ఇన్నాళ్లు యీఅంతర్యుద్ధందేనికి జరుగుతూంది ! —హ్ ! ఎంత వేడిగా ఉందిక్కడ !—ఛీ ! అట్టిదారుణ అకార్యం నేనుచేయను. నాహృదయాన్ని నిర్దాక్షిణ్యంగా నిగ్రహించుకుంటా ! నాదృఢసంకల్పాన్ని నిరాఘాటంగా పాలించుకుంటా ! ఆ ప్రియనాధుని, ఆ ప్రేమమూర్తిని స్మరించుకుంటూ అతని ప్రతిబింబాన్ని నా లైలా కంటిపాపలో వీక్షించుకుంటూ యీ దుష్ట ప్రపంచానికి దూరంగా తొలగి ఎట్లో ఎక్కడో ఈజీవితాన్ని గడతేరుస్తా. ఇప్పుడే—ఈక్షణమే—ఈమహాలునుండి స్వర్ణ విషధూమధామమైన ఈభోగసామంతి, తుచ్ఛసుఖలాలసాదేవతకు జయజయధ్వానములు పలికే ఈపాపశాలనుండి పారిపోతా ! పరుగెత్తుకొనిపోతా ! ఔను ! ఇప్పుడే—ఈక్షణమే—

(మోతి ప్రవేశం)

మోతి—అమ్మా !—అమ్మా !—

మెహె—ఎవరు ?—ఏమి ?—

మోతి—మీ అన్నగారు ఆసఫ్‌ఖాన్‌జీ వచ్చియున్నారు

మెహె—కౌన్ ? ఆసఫ్ ?

మోతి—జౌను.

మెహె—క్యాంఆయా ? అచ్ఛా ! లేఆవో ! (మోతినిష్క్రమణం) (వెంటనే ఆసఫ్ ప్రవేశం)

ఆసఫ్—చెల్లీ ! నీసన్నాహం ఒకింతసేపు ఆపి ఒకవార్తవిను.

మెహె—తర్వాతవింటా ! ఆసఫ్ ! నీవురానేవచ్చావు ఒకపల్లకి మాట్లాడిపెట్టు బర్ద్వాన్‌కి—పో.

ఆసఫ్—మెహెర్ ! ఎందుకంత ఆందోళన ?

మెహెర్—అలాకనిపిస్తున్నానా ! మరేమీలేదులే—సరే ! ఏమిటావార్త ? మనాయనకూడా నన్నుపంపించడానికి వస్తాడా ? మీ ఇద్దరిలో ఎవరోఒకరు నావెంట వస్తారనే అనుకుంటున్నా.

ఆసఫ్—మెహెర్ ! నేనువచ్చిన పని అదేమీకాదు.

మెహె—మరి ?

ఆసఫ్—నీదగ్గరకు సమ్రాట్టు పంపింపగావచ్చా. ఆయనఒక్కసారి అంతఃపురివు షాలపాటు నీదర్శనంకావాలని కోరుతున్నాడు.

మెహె—నాదర్శనం ?—దేనికి ?

ఆసఫ్—నీకు తెలియదా ?

మెహె—అటులనా !—సరే ! ఆయనకు ఆఉద్దేశ్యమే యింకనూ ఉన్నయెడల నాసలాములుచెప్పి నన్ను మరీ మరీ క్షమించవలసిందని నావిజ్ఞప్తిగా విన్నవించు.

ఆసఫ్—నీవు వెళ్ళబోయేముందు ఒక్కసారి నీదర్శనమైనా యివ్వకూడదా ?

మెహె—నహీం !

ఆసఫ్—మెహెర్ ! షేర్‌ఖాను పరలోకానికిపోయి ఇప్పటికి నాలుగేండ్లుగడిచి పోయాయి ఇస్లాంధర్మానికి స్త్రీ పునర్వివాహం వ్యతిరేకంకాదు. పదునాలేండ్ల దీర్ఘ కాలంలో అంతవింత ఆలకలి దినందినాభివృద్ధిచెంది ఆవంతకాల గర్భంలో అదృశ్యం అయి పోయినా, ఆ సమ్రాట్టు-హృదయంలో నీమీదఅనురాగం అచంచలమైన అనార్యగోళం వలె అప్పటికీ యిప్పటికీ అదేవిధంగా ప్రజ్వలిస్తున్నది, కాని-నీకే_

మెహె—ఆసఫ్ ! ఆయనహృదయంలో నేనెట్లో నాహృదయంలో నాస్వామి యట్లే !

ఆసఫ్—కాని, నీస్వామినీకు తిరిగిరాడుకదా—అని నాకు-

మెహె—నీ ఉపదేశం నిష్ఫలం. నాసంకల్పానికి తిరుగులేదు. ఇకనీవు వెళ్ళవచ్చు.

ఆసఫ్—మెహెర్ ! కోటిమంది స్త్రీలలో ఒక్క స్త్రీకికూడ ఇట్టిఅవకాశం లభించుట అసంభవం సుమా !

మెహె—మీరంతాకలసి నన్ను పట్టేట దింపుటకు కట్టుకట్టారా? నాకువెఱ్ఱెత్తిందాకా వదలరా ? ఆసఫ్ ! నీవు ఎందుకువచ్చావు ఇక్కడికి ?

ఆసఫ్—వెళ్ళిపోతా! కాని ఒక్కవిషయం—పాదాక్రాంతం కాబోతున్న ఈసంపదను ఉన్నతపదవిని ఈ అధికారాన్ని నీవుస్వీకరిస్తే కలుగనున్న సుయోగానికీ, తిరస్కరిస్తే కలుగనున్న దుర్యోగానికీమధ్య ఎంతవిపరీత తారతమ్యంఉన్నదో ఒక్కింత ఊహించుకో.

సీ. కడుపెల్ల వజ్రాల కాన్పుగా విలసిల్లు
గోలకొండ, నగలకొండ నీకు
లాహోరుతోట గులాబీలు జిలుకు ప
న్నీటి సోనల నోలలాట నీకు
అల యుధిష్ఠిరు దొట్టి యధిపులు మెట్టిన
మేటిగద్దియ యైన చోటునీకు
ముత్తెకంఠంబుల ముక్కోటి జనములు
పలుకు జేజేలు, మేల్కొలుపు నీకు
సతత జయశీల నిజభుజసన్నద్ధ బంధ
బంధితసమగ్ర హిందూవసుంధరయందు
పడతి ! కొనగోటమీటు పూబంతినీకు
సాటియెవరింక నీకు స్త్రీకోటి ? లలన !

మెహె—ఆసఫ్ ! భికారిణినై భిక్షమెత్తుకోడానికే నిశ్చయించుకున్నా.

ఆసఫ్—అయితే నీతోపాటు మాఅందరికీకూడా భికారి ఉద్యోగమే ప్రాప్తిస్తుంది. ఎందుకంటే నీవుఅంగీకరిస్తే మాతండ్రికి ప్రధాన మంత్రిపదవి ప్రాప్తిస్తుంది. అంగీకరించకపోతే ఉన్న కోశాధ్యక్ష పదవికూడ ఉద్వాసన అవుతుంది.

మెహ—అర్థమైంది-అసఫ్ ! ఇదిదారుణసమస్య. నాశరీరాన్నీ నాఆత్మనూ నాది అనినేను గర్విస్తున్న సౌశీల్య సర్వస్వాన్నీ ఒకసామ్రాజ్య హోమగుండంలో ఏకధారగా అహుతిచేయుటా చేయకపోవుటా ?—నాస్వామిని బలిగొన్న ఎవనివిద్రోహ కరవాల ఘాతవెంట నాహృదయంకూడ రెండుగాచీలి మాయనిగాయంతో నేటికిని మరిగిపోతూ ఉండగా వానిగళసీమనకు కల్యాణ కుసుమ దామంకట్టుటా ?—కట్టకుండుటా!—ఇది కఠోర సమస్య !

అసఫ్—మెహర్ ! నీశక్తి నీప్రజ్ఞ నీప్రతిభ నీకే తెలియక తప్పుత్రోవలో తారాడుతున్నావు. ప్రకృతి నిన్ను బజారీ బికారిణిగా ఉద్దేశించలేదు. కోహినూరు వజ్రసగితమైన మహోజ్వల భారతకిరీటాన్ని శిరోలంకారంగా ధరించే ఒకలోకోత్తర నారీలలామగా ఉద్దేశించింది !

మెహ—ప్రకృతియో పిశాచమో, ఏదో ఒకటి నన్ను 'రా ! రా' అని అక్కడికి లాక్కొని వచ్చినట్లే కనబడుతోంది. లేకపోతే—

సీ. ఎన్నడో ఒకనాటి పున్నమ నగ్బురు
సార్వభౌముడు విందు సలుపనేల
సలిపెనుబో ! ఎల్లసభికులముందు నే
సిగ్గరి నృత్యంబు సేయనేల ?
చేసితిబో ! అనైచ్ఛికముగ నాముఖా
చ్ఛాదన ముడివీడి జారనేల ?
జారెబో ! ఆ జహంగీరు గాంచగనేల ?
కాంచెబో ! వలపున కరుగనేల
కరిగెబో ఏండ్లు పూండ్లయ్యు మరువడేల ?
మరువకున్నాడుపో ! నేను మగనివెంట
దివికి పోనైతినేల ? పోతిపిమ్మట ?
ఇటకురానేల ? కానేల ఇంతలీల !

హ హా హా ! తెలిసింది !--ఇందుకే !__విస్పష్టమైంది !--ఔను !__ఆవిధాతకే గెలుపు నాకేదీబలిమి !--ఇకదాచను !-- దాచినా అదిదాగదు !--భావానికి రావేవచ్చింది !—కళంకం !__ఇక వాళ్ళకంఠానికి భయపడుటెందుకు ?

అసఫ్—చెల్లీ ! నా కేమీ బోధపడుటలేదు.

మెహ— ఇక బోధపడదుగాను !—అసఫ్ ! నీకూ నాయనకూ ఉండే ఏకాభి ప్రాయమూ ?

అసఫ్—ఏకీ?

మెహ— నేను సమ్రాజ్ఞి కావడం.

అసఫ్—ఆఁ. ఇద్దరికీ అదే అభిప్రాయం ! నీవు సమ్రాజ్ఞివి — నాయన ముఖ్య ప్రధాని—నేను ఖజాంచీ.

మెహ—సరే. నీ కోరికను నేనెందుకు కాదనాలి !—అట్లేయగుగాక !—

అసఫ్—ఏమిటీ !—నిజంగానా !— నా చెవులతో నిజంగా వింటున్నానా— మళ్లీ ఒకసారి చెప్పు !—

మెహ—కానీ—అసఫ్ !—

అసఫ్—ఇక 'కానీ' వద్దు—'అయితే' వద్దు. నేను సరిగానే విన్నానులే — నీవు ఒప్పుకున్నావులే—ఇక వెళ్లివస్తా.

మెహ—ఉండు : ఒక్క మహత్తరవిషయం ఉందులో ఉయిమిడి ఉంది. విను ! వెళ్లియెత్తిన ఒక అడుగులని బయటికి లాగిన ఫలితమేమగునో—ఎట్లుండునో — బాధ్యత మాత్రము నాది కాదు—

అసఫ్—ఇదంతా వట్టి భ్రమ. అనవసర అనుమానం. ఫలితాలలో ఏ ప్రమాదమూ రానేరదు ...వస్తే నిర్వహించే బాధ్యత నాది సరేనా !

మెహ—సరే! అబ్ జావో! జాకర్ సమ్రాట్సేకహో హమ్నే వివాహ్ కర్నేకో హై తయ్యార్ హూఁ.

అసఫ్!—అచ్ఛా బహుత్ అచ్ఛా ! మెహెర్ ! నిన్ను మెహెర్ అని పిలుచుటకు ఉదే కడసారి. ఎందుకంటే నేటినుంచి నీ పేరు మెహెర్ కాదట! 'నూర్జహాన్' అనగా జగజ్జ్యోతియట ! సమ్రాట్ ఆదేశించారు. నీవు తప్పక అంగీకరిస్తావనే అచంచల విశ్వాసంతో అతను ఎన్నెన్నో ఏమేమో సిద్ధంచేయించి తానుకూడావచ్చి అపటాభ్యం తరువాత వేచియున్నాడు—ఇక నాకు సెలవా ? బందగీ నూర్జహాన్ బేగమ్సాహెబ్ బందగీ హిందకీ అధీశ్వరీ ! బందగీ భారత్కీ సమ్రాజ్ఞీ ! (వెనక్కి తిరిగి) కౌన్ హై ?

బజావో ! బజావో ! భేరీమృదంగ్ ! ఆవో దాస్దాసీ ! గావో ! నాచో !—

(అంటూ అసఫ్ వెళ్లిపోతూయుండగా వలువైపునుంచి తూర్యారవాలు వినబడతాయి. వలుప్రక్కనుంచి దాసదాసీలు హారాలతో ఆహారాలతో ఉపహారాలతో నృత్యగానాలుచేస్తువచ్చి నూర్జహాన్ను చుట్టిఅలంకారంచేయడానికిఆరంభిస్తారు. ఆ దేవసమయంలో జహంగీర్ ఒకచేతిలో కిరీటం పట్టుకొనివచ్చి నూర్జహాన్ శిరస్సును అలంకరిస్తాడు. వందిమాగధులు ప్రవేశించి ప్రశస్తిచదువుతుంటారు ఇవన్నీ ఏకకాలంలో జరుగుతాయి.)

(తెర)

అంకం మూడు

దృశ్యం ఒకటి

(ఆగ్రామహల్లో వీథి-నర్తకి ఒకతె నృత్యంచేస్తుంటే వందిమాగధులు దానికి వంతపాడుతూ ఆడుతూ ప్రవేశం.)

నృత్యగీతం

నర్తకి—ప్రీతమఆవో ! ప్రేమపిలావో !—
ప్రీతకి గీత సునావో !
రైలాసే మహారియార్కో రాత్కు షాదీహోనా !
ఆజ్ రాత్కు షాదీహోనా !
మాగ—ఫిర్, హంక్యాకరనా ?—
వంది—జానా, పీనా, ఖానా, సోనా
మాగ—జానా పీనా ఖానా సోనా ?
వంది—హాఁ
నర్తకి—ప్రీతమఆవో, ప్రేమ—
వంది—నవఉత్సవకా రంగ్ చఢానా !
మాగ—నరనారీ సింగార్ బనానా !
నర్తకి—ప్రేమడోలికామే బిఠానా !
ఝూలాకే ఝూలనా ! ఝూలాకే ఝూలనా !
ఝూలాకే ఝూలానా !—
పృథివీసబ్ క్యాహై ?
ఏక్ ప్రేమకె నికుంజహై
ఇస్ నికుంజమే క్యారహాతీ ?
ఏక్ కోయిల కూకూకరతీ
ఇస్ గానామృతసే మన్ భర్ భర్ కే
దునియా సోజాతీ ! దునియా సోజాతీ !
దునియా సోజాతీ !—

(నర్తకి నృత్యంతో విశ్రమణం)

వంది—మాగధ్ ! హెుక్కిరోజానికీ హేమిట్టిసెప్పాం? గ్యాపకొవుంకా ? "వచ్చిం దిరే వచ్చిందిరే ! తురుష్క రాజ్యం తుకతుకపోయే తుపాను వచ్చింది !"

మాగ—హేమిట్టి హైందిరే! తైలాకు షహారియాన్కా ఫెల్లిహైంది. ఇస్మే తుఫాన్ క్యాహై !

వంది—అరే ! గడ్డగూబకిబేటా ! హిందొక్కటి షమాచార్ నీకీ తెల్సాలే ?

మాగ—క్యా షమాచార్ !

వంది—రే ! ఖుస్రూసాబ్ ఖూనీహువారే ! ఖూని ! ఖూని !

మాగ—(ఉలిక్కిపడి) క్యా అ అ అ అ—

వంది—హాఁ-ఖుస్రూసాబ్ ఖూనీహువా !—

మాగ—ఖుస్రూసాబ్ ఖూనీ !— కౌన్ కియా, కిదర్ కియా ? ఓఖుస్రూసాబ్ తమ్ముడు షాజహాన్ తోకల్సి ఉదయపూర్ మీద యుద్ధాన్కి పోయాడ్ అని హిన్నాం.

వంది—హాఁ హుక్కా అర్ధరాత్రి ఢేరాలో నిద్రపోతూవుంటే, నిద్దర్లోనే హైంకిరే పెద్దనిద్ర !

మాగ—కౌన్ కియారే ఏఖూనీ ?

వంది—(రహస్యంగా) ఔర్ కౌన్ హై ? షాజహాన్ !—

మాగ—(రహస్యంగా) షాజహాన్ ! మాన్నాగొంతూ కొయ్యడాన్కి వాడ్కి షెతుల్ కైసావచ్చిందిరే !

వంది—వాడ్కి స్వయంగ సెయ్యలేదురే.

మాగ—ఫిర్ క్యారే ?

వంది—ఓబద్మాష్ గ్రాంషింహాంవుండాడే వాడ్కి ద్వారా సేయించాడ్ రే !

మాగ—గ్రాంషింహాం! (ఆలోచనతో తలపంకిస్తూ చిటికెలు వేస్తూ) హాఁ హద్దీ! మాకీ తెల్సింది ! హద్దీ !

వంది - క్యారే ?

మాగ—(కడురహస్యంగా) ఈఖూనీవేసింది షాజహాన్ వాడు కాదురే కాకా,

వంది—ఫిర్ కౌన్ ?

మాగ—(కడురహస్యంగా) నూర్జహాన్ !

వంది—క్యా అఅఅఅ !—

మాగ—హాఁ నూర్జహాన్ హొక్కిరోజా ఓ గ్రాంషింహాన్కి బులాకే, దర్వాజా బంద్ కే, పూరా ఆదాఘంటాతక్ వాడ్కి తో గుస్ గుసా గుస్ గుసా సేస్తూవుంటే మన్కి ఫెల్యాం హెూతీబాయ్ మాపీ మాకీసెప్పింది. హాదేరోజ్ ఓగ్రాంషింహాం ఉదేపూర్ చలే గయా !

నంది—క్యా! ఓ గ్రామసింహంతో ఓ పతిహత్యాకర్తో నూర్జహాఁ గుస్‌గుసా కియా!– బాప్రే! తొందు! ఉందు! మాకీహోక్తి హాలోచనా వచ్చిందీ! రే! మాగధ్! ఖుట్టిగా ఫటోఁకా మాకీ!

మాగ—క్యా ఆలోచనా?

నంది—(హాస్యంగా) ఓనూర్జహాఁ, షైతాన్ బన్‌గయారే షైతాన్! ఉస్కా పుడీ రెండు మేకల్ బలి. మొదటి మేక ఖుస్రూ – రెండో మేక షాజహాఁ.

మాగ—ఫిర్ షహరియార్ క్యాహోగా?

నంది—హావ్వా రాజ్యాన్కా హక్కుదార్ షహరియార్-అంటే లైలా అన్నమాట-అంటే నూర్జహాఁ అన్నమాటే!

మాగ—సచ్‌హైరే సచ్‌హై!

నంది—లేకపోతే-లైలాకీసూను పదునైన కత్తి-షహర్యార్కా సూను పదునైన కత్తి, ఈరి కత్తికి కత్తికి కల్పిందీహంటే ఓనూర్జహాన్ నేసింది షైతాన్‌కా కుట్ర!— (తెరవంక చూస్తూ) అంటే! కౌన్‌హై! రే! దేఖో! మన్కా ఫెళ్ళాం మోతీబాయి దౌడ్‌దౌడ్ కర్కే ఆతీహై - క్యాహువారే! బాబా! క్యాహువా!—

(మోతీ ఆయాసంతో పరుగిడుతూవచ్చి మాగధుణ్ణి చేయిపట్టుకొని)

మోతి—రా! ఆగ్రానుంచి పారిపోదాం! రా! ఆలస్యంచేయవద్దు! రా!

మాగ—క్యాహువా?

నంది—క్యాహువా?

మోతి—ఇంకా మీకు తెలియదా! ఆగ్రాను ముట్టడించి జహంగీరునూ నూర్జహాఁనూ పట్టి ఖైదుచేయడానికి షాజహాన్ పెద్దసైన్యంతో వస్తున్నాడు. అతణ్ణి ఓడించటానికి, నవాబ్‌షిట్, మహబత్‌ఖాన్ని పంపించాడు. పెద్ద యుద్ధం కాబోతుంది! రండి! ఎవరి ప్రాణాలువారు దక్కించుకుందాం! రండి!

మాగ—రే! షాజహాన్ కెందా యెత్తాడురే యెత్తాడు!

నంది—మగర్ మోతీబాయ్! షాజహాఁ హింక్యా యెత్తాడు కెందా?

మోతి—ఎందుకేమిటి! ఖుస్రూను చంపింది షాజహానేనని అమ్మగారు అన్యాయాన్కా బాగా బోధచేసి నమ్మించింది. వెంటనే ఆవెఱ్ఱి మహారాజా షాజహాఁను ఖైదుచేసి తీసుకురమ్మని అక్కడవున్న మరో సేనానాయకునికి రహస్యంగా ఆజ్ఞ పంపించారు. అది వినుడుగానే తెలుసుకొని షాజహాఁ ఒళ్లు మండిపోయి ఇగలాభంతేదని పూర్తిగా ధ్వంసంచేస్తే తానేనన్నూర్జహాను కూడా ధ్వంసంచేయించి ఆగ్రామీదికి దండెత్తివస్తున్నాడు

నంది—(సగం సంగీతములో) "రక్తీకివచ్చిందిబాయీ ఈ రాజ్యాన్కా నాటకం

రంగైన నాటకం—రక్తికివచ్చింది" (అంటూగంతులు వేస్తారు)

మాగ—మగర్ వందీశాయ్! హర్గా మం హెక్కడిక్కి పోవాలా!

వంది—అరే! మనం హెక్కడిక్కి పోవాలి? హెందుక్కి పోవాలి? బట్రాజు అక్కికి బయంహెందుక్కి! హావడురాజైతే హాడిక్కి జండా పట్టి హాడిక్కి పాట పాడదాం!

మాగ—ఠీక్ హైరే! ఠీక్! నీకిఅలోచన బడీ వుంది.

వంది—(నవ్వుతూ) హాఁ దేఖో మోతీబాయ్! మాకీబుద్ధివుంది ఓ బుర్రహాస్ల తీకా బుద్ధి!—మగర్ హిహిహి!—మా కీమానికీ—

మాగ—రే! హల్గా హిన్దకట్టదభా హాన్మావుఅంటే మాకీ ఒళ్ళుఅంతా శరీరం హైపోతాది!—కపడ్ దార్!

వంది—తుంబోలో మోతీబాయ్! కౌన కపడ్ దార్! మై? తునో? హెక్కి నీకెప్పుడైనా హాదిమాకీ ఖరార్!

మోతీ—చెప్పనా? వాను బూడిదవకుండా గాడిద! నీవు తుండలునాకే తక్కువ!—అంతేకాదు మీ పురుషజాతి అంతాసిగ్గులేనిజాతే!

(తెర)

అంకం నాలుగు

రంగం ఒకటి

కాశ్మీరదేశంలో—సింధునదీశాఖయైన విపాశ ఒడ్డున నూర్జహాన్ జహాంగీర్ల యొక్కయు పరివారంయొక్కయు డేరాలు వేయబడియున్నవి. డేరాలకు దూరంగా కథకవేషాలతో వందిమాగధులూ మోతీయూ ప్రవేశము. పాట.

వంది-మాగ } అ అ అ అ అ అ అ అ హాజీ సునోజీ !
మోతీ }

మోతీ— మా రాజాలాంటి రాజా లేడట, రాణీలాంటి రాణీ లేదట—

వంది-మాగ—మోతీలాంటి ముత్యం లేదట—

మోతీ—(వందిమాగధుల కేసి వేలుచూపిస్తూ) ఇద్దర్ నోటికిసుద్దీ లేదట

ముగ్గురూ—అ అ అ అ అ అ అ అ హాజీ సునోజీ !

మోతీ— జహాంగీరు పాదుషాకు మొన్నను జ్వరం తగిలెనండీ
మహారాణి నూర్జహాను గారికి దిగుల్ కలిగెనండీ
స్థలాంతరానికి పొమ్మని వైద్యులు హితంచెప్పిరండీ
అదే ప్రకారం ఈకాశ్మీరం అంతా వచ్చామండీ—

ముగ్గురూ—అ అ అ అ అ అ అ అ అ హాజీ సునోజీ !

మోతీ—షాజహాను చూస్తేమళ్ళీ మేవారుకు పరారు నండీ
యోధమహాబ్బతు అగాధయోచన అదేమో తెలియదండీ
ఏక్షణమందున యేమిజరుగునో అగమ్యగోచరమండీ
ఇదిఅంతా యోచిస్తే గుండెలు గతేలు గుతేలు నండీ—

ముగ్గురూ—అ అ అ అ అ అ అ అ హాజీ సునోజీ !

మోతీ—షాజహానుదే రాజ్యంకాక్కాని జహాంగీరు నండీ
షహర్యారుదే రాజ్యంకాక్కాని సమ్రాజ్ఞి నండీ
ఎవ్వరి పంతము జయించునోయని ఏల యడుగుటండీ
మగవాడంటే మగువచేతిలో మట్టిముద్ద నండీ.

బంది— క్యా ! క్యా ! మోతీబాయ్ ! హైద్రాబాద్ సిటీలో మగవాడ్ పుట్టినాడ్డ? మరి ఖుద్దా వాంత ఘుమ్మీకాయ్ కత్తి పీట్రకు లో క్యా - హాది తెల్యానికీ ?

మాగ— కేభాయీ ! రాణీ పొదల్ దానీ వాకా హెకిపుందికే స్త్రీ సామ్రాజ్యం వస్తే ఖాబా చుప్ !

బంది— చుప్ క్యొంరేని చూస్కో జహాంగీర్‌బాదుషా ధర్మా మీద ధర్మా తిన్నాడ్ అరే ఖుద్రా లేకపోతే ఘూర్రభీకరుస్తాడి-మాలుం ?

మోతీ— మీ కాకులు ఏమన్నకుంటేయేం ? మా కోకిలకు లోపమా ?

బంది— సైసైమోతీబాయ్ ! సాన్నాయి వాక్యం హెంతా సున్నితంగావున్నా ఢక్కా ఢోలు దెబ్బలేకపోతే ఢీలాహైతాది - మాలుం ?

(సంగ్రాంసింహుడు ప్రవేశిస్తూ)

సంగ్రాం— ఔను! బంది! ఢోలు సన్నాయి కలిస్తేనే రక్తి. ఇన్నాళ్లూ స్త్రీ సామ్రాజ్ఞి మార్జహాను గారి సన్నాయికి అడ్డులేకనే అరకి. ఇకయిపుడు వస్తున్నాడు సిద్ధహస్తుడైనవాద్యగాడు. మోగబోతుంది ముచ్చటైనఢోలు ! ఢోలంటే ఢోలుగాదు—దిగ్దంతి శ్రవణపుటభేదన ప్రచండమైన దేంకాఢోలు ! అదిగో ! అదిగో ! పడమటిఆవలిగట్టున దూర దూరంగా బ్రహ్మాండమైనదుమారం ఒకటి కన్నుమిన్నుకప్పేసి కదంతొక్కుతూ వస్తున్నది చూడండి ! చూడండి !

మోతీ— ....ఔనునుమా ! ఏమిటది ?

బంది— ....క్యాహైవో ?

మాగ— ....క్యాహైరేబాబా !

మోతీ— ....సుడిగాలి ! సుడిగాలి !

బంది— సుడిగాలి కాదురేభాయీ ! సైన్యంలాగావుందిరే సైన్యం !

మాగ— బాప్రే ! కిస్కా సైన్యంరే ! క్యోఆతారే ! క్యాకర్నారే !

మోతీ— సంగ్రాంజీ ! భయంవేస్తున్నది చెప్పండి ఎవరిదా సైన్యం ! శత్రువులదా మిత్రులదా !

సంగ్రాం— రెండూను.

మోతీ— అంటే ?

సంగ్రాం— శత్రురూపంగా వస్తున్న మిత్రుడిది.

బంది— హాఁ ! తెల్సిందిరే తెల్సింది. (సంగ్రాంతో) వస్తున్నాడు మహాబత్ ఖాన్ ! వడ్డిస్తాడు మహాబత్ ఖాన్ !

మోతీ— అమ్మయెాహ్యా ! మహాబత్ ఖానా ! సామ్రాజ్ఞీమీద కత్తికట్టాడా ! సైన్య

సహితంగా వస్తున్నాడా ? ఎంత స్వామిద్రోహం ! ఎంతదౌర్జన్యం ! బందీ ! పోయి పహారావాళ్లతో చెప్పు! మాగధ్ ! నీవుపోయి సేనాపతి ఎక్కడున్నాడో వెతికి సమ్రాట్టు వద్దకుతీసుకురా ! నేనుముందుగాపోయి సమ్రాజ్ఞికి సమ్రాట్టుకు ఈవార్త చెప్పి సమర సన్నాహంచేయిస్తా. ఊ ! నడవండి !—

(ముగ్గురు నిష్క్రమణం)

సంగ్రాం— ఈ ఛత్రాజాపండట ! సమరసన్నాహమట ! హా హా హా — అదుగో ! ప్రళయవాహినిలాగ మహాబత్ ఖాన్ సైన్యం ముంచుకొని వస్తున్నది. అది తెలియక సమ్రాజ్ఞీ సమ్రాట్టు చిదానందసాగరంలో ఓలలాడుతూ శిబిరంలోపడి వున్నారు. డేరాలకు కాపలావచ్చిన సైన్యంకూడా స్వల్పసంఖ్యాకం. అదైనా కత్తులన్నీ కడగా పెట్టి గంజాయికైపులో కమ్మగా నిద్రపోతున్నది. కాబట్టి సమ్రాజ్ఞీ సమ్రాట్టు మహాబత్ ఖానుకు ఖైదీలగుట నిశ్చయం. దానితో మొగల్ నిష్క్రమణం హిందూధ్రువ ప్రవేశం నిర్ధారం. కాబట్టి, ఇకనుండి గాలివాటాన్ని గుర్తించి తెరచాపను తిప్పుకోకపోతే మునదింగీ డంకకొట్టడం నిస్సందేహం. అందుచేత ఇకఒక్కటే మనకు కర్తవ్యం. (అంటూ కత్తి దూసి) జయహో మహాబత్ ఖాన్ ! జయహో హిందూస్థాన్ ! హర్ హర్ మహాదేవ్ !—

(నిష్క్రమణం)

రంగం రెండు

విపాశానది ఒడ్డున సమ్రాట్ శిబిరంలో నృత్యం జరుగుతూ వుంది. నృత్యం నడుమ జహాంగీరుని వెంట పెట్టుకొని నూర్జహాన్ ప్రవేశం. జహాంగీరు చాలా బలహీనంగానే వున్నాడు. అయినా బలంహీనతను ధిక్కరించి అతని ఆనందం యథావిధిగా ఉరుకుతూనేవుంది. ఆసనంలో కూర్చొని ఒకనిమిష కాలం నృత్యం ఆనందిస్తుంటాడు. మధువుఅందిస్తూ నూర్జహాను పరిచర్య చేస్తూవుంటుంది. ఇంతలో షహర్యార్ప్రవేశం. మధువు అందుకుంటూ జహాంగీరు అతనిని గమనించలేదు. షహర్యారు నూర్జహాను వంకచూస్తాడు. ఆమె చిరునవ్వునవ్వి తలవూపుతుంది. షహర్యారుకు తన్నుపిలిపించిన పనియేమో అర్థంకాకపోయినా, ధైర్యం వచ్చింది.

షహ—సమ్రాట్ ! బందగీ !

జహా—హో షహర్యార్ ?

షహ—నాకు కబురు పంపించారా ?

జహా—హాం బేటా !—ప్రియతమా! ఇందాక నేనువ్రాసిన ఆఖర్నామా ఏదీ ఎక్కడ?—బేటా ! బైఠోజావ్. (షహర్యారు మరో ఆసనం మీదకూర్చుంటాడు. ఇంతలో సేనా

మీదవున్న ఒకరత్నపేటికలోనుంచి ఒక కాగితంతీసి నూర్జహాను జహాంగీరుకు అందిస్తూ నృత్యం ఆపమని నర్తకులకు సైగచేస్తుంది.) షహర్యార్ ! నీ అగ్రసోదరుడు ఖుస్రూ నాకంటేముందే వెళ్లిపోయాడు. రెండో అన్న షాజహానుకు, నేను కన్నా కననట్టుగానే కని పిస్తున్నా. నీమూడో అన్న పర్వేజుకు జనానా ప్రపంచమేగాని జగత్ప్రపంచం కనిపించుటలేదు. ఇక నన్నూ నాసామ్రాజ్యాన్నీ అనుసరించుకొని ఉన్నవాడవు నీవే కనపడుతున్నావు. కాబట్టి భావిభారత సమ్రాట్ పదవికి నీవే పాత్రుడవని నాకుతోచింది. ఇదిగో ఫర్మానా ! షహర్యార్ ! అందుకో ! రా యిటు !

షహ—(లేచి నూర్జహానువంక చూస్తాడు. ఆమె చిరునవ్వుతో తలవూపుతుంది. ముందుకువచ్చి ఫర్మానాఅందుకొని బందగీ చేస్తాడు. ఇంతలో లైలా ప్రవేశం. అందరూ తెల్లబోతారు.)

లైలా—రాజకుమారా ! ఈకార్యంయేమిటి ? (షహర్యార్ చేతిలోని ఫర్మానా లాక్కొని చదువుకుంటుంది.) సమ్రాజ్ఞీ ! షహర్యారును అడ్డంపెట్టి ఇలాటి తెర చాటునాటకం ఆడవలసినంత అధోగతికి పాలైనావెందుకు ? ఈఫర్మానా నీవేరాసి వ్రాయించుకుంటే ఎవరు కాదన్నారు ?—రాజకుమారా ! ఈసామ్రాజ్య సుడిగుండంలో ఒకఅన్నగారు పూర్తిగా అంతర్ధానమై పోయారు. మరొక అన్నగారు ప్రమాదకరంగా దానిలోంచి యీదపడి భ్రమణం చేస్తున్నారు. ఈ యిద్దరి దుర్గతి యిట్లుకాగా మీరుకూడా దూకుతున్నారెందుకు ? సమ్రాట్ ! ఈఫర్మానా మీరు త్రికరణశుద్ధిగా వ్రాసింది కాదు. నాకుతెలుసు ఇదంతాఆ పిచ్చివాన్ని ఆడించుటకై మీరుచేస్తున్న అగాధ గూఢకుటిల తంత్రం. సమ్రాజ్ఞీ ! ఈఫర్మానాను నీవుతీసికొని ఆషాజహానుతో నీవే యుద్ధంచేసి సామ్రాజ్యాన్ని నిలువబెట్టుకో ! (అంటూ ఆఫర్మానాను నూర్జహాను మీదికి విసిరిపారేస్తుంది). రాజకుమారా ! సగముమానవుడు సగముదానవుడు కాని వాడు సమ్రాట్ పదవికి అనర్హుడు. రండు. (అంటూ షహర్యార్‌తో నిష్క్రమిస్తుంది)

జహా—(బిగ్గరగా నవ్వుతూ) హ హ హ (అంటూ మధువు ఆనుతూ) నర్తకియోం నాచో ! నాచో !

(నృత్యం ఆరంభం)

నూర్జ—వృధా ! ప్రయత్నమంతా వృధా !

(మోతీ పరుగెత్తుకు వస్తుంది. దానివైఖరి చాలా భీభత్సంగా వుంటుంది. నృత్యం ఆగి పోతుంది)

మోతీ—అమ్మా ! అమ్మా !

నూర్జ—ఏమే ! ఏంజరిగింది ?

మోతీ—మహబత్ ఖాను పెద్ద సైన్యంతో మనమీదికి యుద్ధానికి వస్తున్నారు-యుద్ధానికి!

నూర్జ—మహబత్ ఖానా!

వంది—(పరుగెత్తుకుంటూ ప్రవేశించి) ఖుదావంద్! హోషియార్! హోషియార్!

మాగ—(పరుగెత్తుకుంటూ ప్రవేశించి) జహాఁపనా! జాగో! జాగో!

వంది—ఖుదావంద్! మనకు జరిగిన మహా ద్రోహం. హిందుస్థా అంటే మన్కి కావలావున్న మన రజపూత్ సైన్యంకూడా రాజద్రోహం తల్పి ఏకోదం పరారీఅయి మహబత్ ఖాన్ సైన్యంతో మిలాకాత్ హైంది.

మాగ—మనరజపూత్ సైన్యాన్ని హిందీద్రోహం బోధచేసింది ఓహార్యింజావా గాంధిసింగ్

మోతీ—అమ్మా! అమ్మా! మీరంతా అయ్యగారి ప్రాణం మీ ప్రాణం రక్షించుకోండి! రండి! రండి!

నూర్జ—నోరుమూయ్! దాసీ! నీదాసబుద్ధి నీకే ఉపయోగించుకో! పోయి నాయేనుగును సిద్ధంచేయించు. నేనే స్వయంగా నాయకత్వం వహించానని సర్వసైన్యానికీ తెలియజెప్పు. ఆరజపూత్ బానిసలు పోయినమానె. మన మొగల్ సైనికులు వాడువేలమంది వున్నారు. ఆద్రోహిమహాబత్తును శిక్షించుటకు ఆ సైన్యమేచాలును. పో! (మోతీనిష్క్రమణం) వందీ! మాగధ్! మీరాజభక్తికి చాలా ప్రశంసిస్తున్నాము. మీరిద్దరు ఇక్కడనేవుండి సమ్రాట్టుకు పరిచర్యచేయండి. సమ్రాట్! జంగ్ మైదాన్ జాతేహా ఆజ్ఞా దీజియే.

జహా—(ఇంతవరకు జహాంగీరు తపహోపళ్లావాలను తనలోనే దాచుకున్నాడు) సమ్రాజ్ఞీ! కానున్నది దారుణయుద్ధం. శత్రువో వీరమహాబత్. నీవు అబలవు. రణరంగానికిపోవుట చాలాప్రమాదకరం సుమా.

నూర్జ—(పకపకానవ్వి) ఏమా! అబలా! ప్రభూ! [illegible] అబలలు కారు స్త్రీలు.

సీ. సకలజగజ్జాల సంవర్ధమాన శ
క్తిస్వరూపిణులు మా స్త్రీలుగారె?
పూజ్యసంసార సామ్రాజ్యసింహాసన
స్థితచక్రవర్తినుల్ స్త్రీలుగారె?

ప్రేమమహాయజ్ఞ హోమకుండార్పిత
స్వీయసర్వస్వలు స్త్రీలు గారె ?
కుల సంఘ మత దేశ గౌరవరక్షణ
దీక్షానిబద్ధలు స్త్రీలు గారె ?
ధీరులన్ గన్న మాతలు స్త్రీలు గారె ?
జాలమింకేల ? చండప్రచండఖడ్గ
ధారిణీ మారిణీ ధాటి పోరుసలిపి
రిపులశిక్షింతు- లేదా ! వరింతు మృతిని !—

(కత్తిదూసి నిష్క్రమణం)

(వెలుపల రణదుందుభులు, ఫిరంగిమోతలు తీవ్రమైన రణసంరంభం)

వంది—ఖుదావంద్ ! అమ్మగార్కి యేం ప్రమాదం వస్తుందో అని మాకే గడ్‌బడ్‌గా హోతాది.

మాగ—జహాఁపనా ! మేంకూడా అమ్మగారివెంట పోతాం ఆజ్ఞా దీజియే. (జహాంగీరు తలూపడు.) (రహస్యంగా వందితో) క్యారే ! సమ్రాట్ ఏక్‌దం చుప్ హోగయా. దివానా బన్‌గయాక్యా ?

వంది—(రహస్యంగా) దివానా నైరే. పూరాదిమాక్ హై. హికీమంతా సబ్సీ సబ్సీ నాటక్ హై.

(ఖడ్గహస్తుడై మహబత్‌ఖాన్ ప్రవేశం, వెంట రణసింహుడుకూడా ఉన్నాడు.)

మహ—(నేపథ్యంవంక చూస్తూ) రాజపుత్రసైనికులారా ! చాలు! ఇకఆపండి రక్తపాతం. రణసింగ్ ! నీవుపోయి యుద్ధవిరామానికి సన్నాహంచేసి, ముఖ్యంగా అక్కడున్న డేరావెలుపల పారాయిస్తూ నాఆజ్ఞకోసం యెదురుచూస్తూవుండు.

(రణసింగు నిష్క్రమణం)

మహ—సమ్రాట్ ! సేవకుని సలాములు.

జహా—నర్తకియోఁ ! మహబత్‌ఖాన్కో స్వాగత్ గావో ! నాచో !

మహ—(నర్తకులను బొమ్మని గుడ్లురుముతూ) ప్రభూ ! నాట్యప్రదర్శన సమీక్ష కోసం రాలేదు నేను. (నర్తకులు పారిపోతారు.)

జహా—మరి ?

మహ—ఇంకోవిధంగా మీదర్శనం అలభ్యమని ఈవిధంగా లభింపజేసుకున్నా.

జహా—[illegible]—సమ్రాజ్ఞికి క్షేమమా ?

మహా—క్షేమమే.

జహా—ఆమెకు ఏహానియూ కలిగింపబోనని విశ్వాసం లేకనే, నేను అట్లా చెప్పలేదు, ఆమె ఎక్కడున్నది ?

మహా—నా పరివార రక్షణలోనే ఉన్నారు.

జహా—ఖైదీగానా ?

మహా—ఔను.

జహా—నేనుకూడా నీ ఖైదీనా ?

మహా—జహాఁపనా ! మహాబత్ ఖానుని బంధించే సంకల్పం ఈ మొంగల్ సామ్రాజ్యంలో ఇంకా కలిగియుండలేదని ఆనాడు మీరు సెలవిచ్చారు. ఆ దివ్యవాక్యం నా చెవులలో ఇంకా మారుమ్రోగుతూంది.

జహా—మరి నీ రాకకు హేతువు ?

మహా—మీ కుశలప్రశ్న కావాలనుటకే. జహాఁపనా ! మీరు భారత సమ్రాట్టులు. మహాత్ముల అక్బరు పుత్రులు. కాని మీ పరిపాలన స్త్రైణవిహారంవలె, ఉన్మత్త ప్రలాపంవలె, అస్థిరమై అపహాస్యకారకమై అంతకంతకు అతిక్రాంత ధార్మికమై అఖండ భారతవర్షమునకు అనర్థతను కలిగించుచున్నది. జహాఁపనా—

జహా—మహాబత్ ! నన్ను నేను సమర్థించుకోడానికి యత్నం చేయను. ఎందుకంటే నా లోపాలు నీకంటే నాకే బాగా తెలుసు.

మహా—ప్రభూ ! గతాన్ని గూర్చి నిష్ఠూరోక్తులాడుటకు నేను రాలేదు. ప్రస్తుతాన్ని గూర్చి మీవల్ల న్యాయం పొందుటకు వచ్చా.

జహా—మంచిది. నీకేమి న్యాయం కావాలి ? ఎవరిమీద నీ అభియోగం ?

మహా—నా అభియోగం భారత సమ్రాజ్ఞి అయిన నూర్జహాఁ బేగంమీద.

జహా—ఆసంగతి నాకిదివరకే బోధపడింది. సరే-నీ అభియోగమేమని ?

మహా—మొదటి అభియోగం ఏమనగా—సంగ్రామసింహుని ద్వారా సమ్రాజ్ఞి ఖుస్రూను హత్యచేయించింది. ఆ హత్యఫలితంగా పూజ్యురాలైన బోధపురీబాయి పుత్రశోకంతో మరణించింది.

జహా—హా నా బేచారా ఖుస్రూ ! అభాగినీ బోధపురీ !

మహా—తానుచేసిన ఈ దారుణహత్యానేరమును మాసిపోవుటకు ఆలోచించి అతనికి మీకూ నడుమ విరోధం కల్పించి అతడు రాజద్రోహియగుటకు కారణం కలిగించింది.

జహా—ఇంతేనా

మహా—మరొకటి. మీరు ఎంతో గౌరవముతో చూచే మీ సోదరునకు మొంగల్ రాజవంశ ప్రతిష్ఠకు మాయనిమచ్చ ఘటించునట్లుగను నిరంకుశంగా వర్తించింది.

ప్రభూ ! ఈమూడు అభియోగాలలో ఏఒకటి అసత్యమైనాసరే సమ్రాజ్ఞిని మీరుశిక్షింప నక్కరలేదు—

జహా—సత్యమైనయెడల ?

మహా—శిక్షింపక తప్పదు.

జహా—(మౌనం)

మహా—నాఅభియోగములు మూడును సత్యమేయని అంగీకరిస్తారా ?

జహా—(మౌనం)

మహా—కాబట్టి సత్యమేనని మీరంగీకరించినట్లే.

జహా—మహాబత్ ఖాన్ !—

మహా—ఈ మూడింటిలో ఒక్కొక్క అపరాధానికి దండన—మరణం !

జహా—సునో మహాబత్ ఖాన్ !—

మహా—సమ్రాట్ ! నేనువాదిని మీరు న్యాయాధీశులు. న్యాయమే నాకు కావాలి. న్యాయవిచారమే మీరనుష్ఠించాలి.

జహా—(మౌనం)

మహా—ఈ అపరాధాలకు మరణమేయోగ్యదండనమని మీరంగీకరిస్తారా? లేదా?

జహా—ఔను.

మహా—అటువంటి సమ్రాజ్ఞికి మృత్యుదండన విధించే ఆజ్ఞా పత్రం ఇదిగో. దీనిపై సంతకం చేయండి.

జహా—మహాబత్ !—

మహా—నహీ సమ్రాట్ ! నహీసోచ్నా-నహీడర్నా-నహీ ధర్మఘాత్ కర్నా.

జహా—తో-భీ-మహాబత్ !—

మహా—జహాఁపనా ! అప్ కౌన్ హై? రాజధర్మ్ కా విరాట్ స్వరూప్ హై! దుష్టోంకో శిక్షణ్, శిష్టోంకో రక్షణ్ ఆప్కా కర్తవ్య హై. మాతాపితా భార్యా బహిన్ ఇత్యాది మమతాకీల్ కిల్ ఛోడ్కే ధర్మరక్షణ్ కా కామ్ హీ ఇన్ సాఫ్సే. ఇమాన్సే జోకుచ్ కర్నా అవశ్య హై సబ్ కర్నా హై. సమ్రాట్ ! దీజియే దండనా ! కీజియే దస్తఖత్—(మహాబత్ ఆజ్ఞాపత్రం అందిస్తాడు మరుమాటచెప్పకుండా జహాంగీరుసంతకం చేస్తాడు.)

మహా—రణసింగ్......... (రణసింగుప్రవేశం)—ఈ పత్రాన్ని గొంపోయి మనశిబిరంలో వున్న సమ్రాజ్ఞికిచూపించి ఆజ్ఞనెరవేర్చు. (రణసింగు నిష్క్రమణం) ...... భారత సమ్రాట్టుల న్యాయవిచార మిట్లుగనా ఉండవలెను ? ప్రభూ ! నిష్పక్షపాతంగా న్యాయంవిచారించుటలో జహాంగీరువంటి సమ్రాట్టు నభూతో నభవిష్యతి అనియావద్భారతం కీర్తించినందుకు నేడు అకీర్తికి అచంచలమైన ఉపాధియేర్పడింది.

(రణసింగు ప్రవేశం)

రణ—మరణించుటకుముందు ఒక్కసారి సమ్రాట్ దర్శనంకావాలని సమ్రాజ్ఞి అర్థిస్తున్నది.

జహా— (మహాబత్తువంక చూస్తాడు)

మహా—సమ్రాట్ దర్శనమెందుకు ! పోయి అడిగిరా.

(రణసింగు నిష్క్రమణం)

మహా—జహాంపనా ! సమ్రాజ్ఞి మీసన్నిధికివచ్చి ఏవిధంగా మాట్లాడి మీమనసును మళ్ళీఎలామారుస్తుందో మీరుమాత్రంవెనుకటి ప్రేమాభిమానాలు విస్మరించి న్యాయవిచారమందే బద్ధమనస్కులై యుండురుగాకయని నేనుకుని హెచ్చరిక.

(రణసింగు ప్రవేశం)

రణ—మరణించుటకుముందు ప్రతిని దర్శించుటకుతీర్ధమ్మనుని సమ్రాజ్ఞి సెలవిచ్చారు.

మహా—మంచిది. తీసుకురా.

(రణసింగు నిష్క్రమణం)

మహా—జహాంపనా ! ధైర్యం ! తానుచేసిన ధర్మశాసనాన్ని తామేనిర్విఘాతంగా పాలించకపోతే ధర్మదేవత నిజంగా దిక్కుమాలినదై పోతుంది.

(రణసింగువెంట నూర్జహాను ప్రవేశం)

నూర్జ—ప్రభూ ! ఈ సంతకంమీదేనా ?

జహా—(మౌనం)

నూర్జ—అర్థమైంది. మొదటసందేహించా. ఇప్పుడునివారణ ఐయింది. ప్రభూ ! నేనుస్వప్రాణరక్షణకోసం ప్రార్థించుటకురాలేదు. ఎందుకంటే రానున్నమరణానికి నేనుజంకను. తానుమనసారప్రేమించిన పురుషుడు తనమీదికేకత్తి నూరుకొంటూఉంచినప్పుడు నిజమైనప్రియురాలు ఆకత్తినే కంఠమాలగాస్వీకరిస్తుంది. జహాంపనా ! నాకుమరణదండన విధించుచున్న ఈ ఆజ్ఞాపత్రంమీద ఏచేతితో మీరు సంతకంచేశారో ఆచేతిని ఒక్కసారికన్నులకద్దుకోనిచ్చి ఆనంతరంనన్నుచంపండి (అంటూ జహాంగీరుచేయిపట్టుకొని కన్నులకద్దుకొనుటేగాక ముద్దుపెట్టుకుంటుంది).

జహా—నూర్జహాన్ ! ఆసంతకం నాదికాదుసుమా.

నూర్జ—మీదికాదా ! మరెవరిది ?

జహా—నూర్జహాన్ ! నీవుఎన్నోఅపరాధాలు చేశావు—నేనేమీఅనలేదు. నేనుఎక్కువగా ప్రేమించినఖుస్రూను హత్యచేయించావు—సహించివూరుకున్నా. అధికులతో క్రోధపూరితనువులు చాలించింది—సహించివూరుకున్నా. అఖండాభిమానశ్రీ. సాహసోక్తి

కత్తి మీద పెట్టావు—సహించి ఊరుకున్నా. అంతవమానంతో ఉన్న నేను, ఇపుడు ఈ సంతకం చేసి ఊరుకుంటానని నీవు ఎలా ఊహించావు? నూర్జహాన్! సంతకం చేసింది నా హస్తమే యనుట నిశ్చయం. కాని అక్షరాలు నావైనా, ఆజ్ఞ నాది కాదు! మహబత్ ఖానుది!

నూర్జ—(మహబత్ ఖానువంక చూస్తూ) అర్థమైంది. మహబత్ ఖాన్! నూర్జహానుకు మరణశిక్ష జహాంగీరు చేత వేయించి ప్రపంచంలో ఏ మానవునకు సాధ్యం కాని మహా సాహసకార్యం అవలీలగా సాధించావు. నీవే గెలిచావు—నేనే ఓడిపోయాను. కాని నీవా! విజయగర్వంతో విఱ్ఱవీగుతున్నావేమో? అజ్ఞానం. ఎందుకంటే, నీవు గెలిచినది నీకు ఉజ్జీయైన మరొక వీరపురుషుని కాదు. ఒక స్త్రీని. అబలను! (జహాంగీరుతో) ప్రభూ! మీ ఆజ్ఞాపరిపాలనకు ఆలస్యం చేస్తున్నానేమో. క్షమించండి. ఇక సెలవు. ప్రాణపతీ! సెలవు. సెలవు. ప్రియతమా! మేరే స్వామీ! మేరే ప్రేమ్‌కా దేవతా! ....

(అంటూ ఏడుస్తూ వెకరిస్తుంది.)

జహా—(నూర్జహానును లేవదీసి రొమ్ముకు అనించుకొని) ప్రియే! తూహై మేరీ జీవన్‌కా జ్యోతి! తూహై మేరీ జిగర్‌కా తారా!—

నూర్జ—నా ప్రేమదేవతా! మీ యశశ్చంద్రప్రకాశమే నా మృత్యుపథాన్ని వెలిగించుగాక. ప్రాణపతీ! మరణానికి నేను జంకను! కాని జీవనం ఎంతమధురం! అయినా ఇంత ఆకస్మికంగా, ఈనాడే, ఇప్పుడే, ఈవిధంగా—(ఇక చెప్పలేక జహాంగీరు వక్షం మీద తలఆనించి ఏడుస్తుంది.)

జహా—(గద్గదికతో) మహబత్!—

మహా—(మౌనం)

జహా—మహబత్!—

మహా—ప్రభూ!

జహా—నీవు నాకు ఒకవరం ఇవ్వాలి.

మహా—నేనా! వరమా? మీకు!

జహా—చూడు! నూర్జహాన్ ఎలా ఏడుస్తున్నదో చూడు! మహబత్! నేను కోరే వరం ఒక్కటే—నూర్జహానకు ప్రాణభిక్ష!

మహా—ప్రభూ! విస్మరించితిరా? న్యాయం-ధర్మం-నియతి-

జహా—నూర్జహాన్ నా ప్రాణం! నా శ్వాస!

మహా—ప్రభూ! రాజ్యం-నీతి-పాలన-

జహా—నీతి! పాలన! మహబత్! మనసులోని ఆనందజ్యోతి మాటుమణగిన తర్వాత ఈలోక ధర్మంతో ఈ లోకనియతితో ప్రసక్తియేమి?

మహా—ప్రభూ ! మానవత్వం మాది. మీది దేవత్వం.

జహా—సేనానీ ! నేను దేవతను కాను. ప్రేమకు పులకించి, ద్వేషమునకు మరిగి, సహనమునకు పొంగి ఓటమికి క్రుంగి, ఇంతలోనవ్వి, అంతలో వాపోవు ఒక దుర్బలమానవ ప్రాణిని. మహబత్ ! శాంతిస్యాంపన్ను. చూడు ! ఆనూర్జహా ఎలాఏడుస్తున్నదో చూడు !

మహా—సమ్రాట్ !

జహా—వద్దు. మరు మాట చెప్పవద్దు. నా కిడోక్కలు.

మహా—మంచిది. రాజుకూడా మానవుడే అనువిషయం విస్మరించుట నాదే పొరపాటు. సమ్రాట్ ! మీకోర్కె యెట్లోయుక్తేయగుగాక. సమ్రాజ్ఞీ ! ఇకమీకు విజయం అయింది. బేగంసాహెబా ! పంచమహాఖండములు ఏకమై వచ్చిపడినా సాధింపజాలని ఈ విజయమును తుకకు మీకన్నీటి కణాలతో సాధించారు. సమ్రాజ్ఞీ ! నాడుసింహ దర్బారులో చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చుకొనుటకే నేనువచ్చాను. సమ్రాట్టు అర్థించకపోయినా, మీప్రాణం మళ్ళీమీకు ఈయదలచుకున్నా, ఇచ్చాను. కృతార్థుడనయ్యాను. ఇకసెలవు. కాని ఒక్కవిషయం మరువకండి ! సమ్రాట్టు మీయెడలచేసిన [illegible] ఎట్లువిఫలమైందో, షహర్యారుకత్తాన వారుచేసిన సామ్రాజ్యనిర్ణయంకూడ అట్టే నిరర్థకం కాగలదని మామ్మాటికీ విశ్వసించండి ! బందగీ సమ్రాజ్ఞీ ! బందగీ సమ్రాట్ !

(రణసింహుడు వెంటరా మహబత్‌ఖాన్ విష్క్రమణం)

జహా—(పెద్దనవ్వునవ్వి) ప్రియతమా ! కహాంహై ఓనాచ్నేవాలీ! కహాంహై మేరీ మధూ ! ఆవో ! ప్యాలా భరావో ! రంగ్ చడావో ! హ హ హ !

గీతిక

జగతీసబ్ కహతాహై (వచనం 'క్యాకహతాహై?')
జహాంగీర్ హోగయా దివానా !
జహాంగీర్ తో కహతాహై (వచనం 'క్యాకహతాహై?'
జగతీసబ్ హోగయా దివానా !.

నూర్జ—(మిక్కిలి ఆశ్చర్యంతో) ప్రభూ ! మీలోయిద్దరు జహాంగీరులున్నారా?

జహా—ఉండవచ్చు ! మోహినీ ! ఒకజహాంగీరు నీలోకల్పించిన అత్యుత్తమ కార్యాలన్నిటికీ, మరొక జహాంగీరు ప్రత్యేకంగా కూర్చొని విలపించకపోతే ఈజీవిత నాటకానికి సార్థకమే భరతవాక్యం అయివుండేది !

రంగం మూడు

ఆగ్రాకోటలో ఒకవీధి. సంగ్రాంసింగు ప్రవేశం.

సంగ్రాం—ఛీ ! ఛీ ! ఛీ !—మహాబత్తు ఇంతపిరికిపంద అవుతాడని కలలోకూడా అనుకోలేదు.

సీ. రానేల దండెత్తి రజపూతసేనతో
బ్రహ్మాండ సమరసంరంభమొసఁగ ?
వచ్చెఁబో-భారత ప్రభ్వియౌ యానూర్జ
హానును ఖైదు సేయంగనేల ?
చేసెఁబో-తచ్ఛిరశ్ఛేదనమున కాజ్ఞఁ
బ్రభు జహాంగీరుచేఁ బడయనేల ?
బడసెఁబో-తుదకు తద్బాష్పాంబుపూరాన
కరిగి కర్తవ్యంబు మఱవనేల ?
ఉష్ణరుధిర స్రవంతులనోలలాడి
నట్టి మహాబత్తు కటకటా ! తుట్టతుదకు
ముగుదకన్నీటి వరదలో మునుకవేసె !—
స్త్రీ, యబలయన్న కవి కేలసిగ్గులేదు !

అనద, అసమర్థుడు, అప్రయోజకుడు ! తెలిసింది. మహాబత్ ! నీకు లోడ్డొల్ల-వెలిచేవ ! వీరత్వం వట్టి వేగిబీరకాయ ! అయ్యయ్యో ! ఎటువంటి అపూర్వతరుణం ! చివరకు ఎంత అపహాస్యం !—

శా. ఆనిర్భాగ్యవిధాతబుద్ధి యెటుబుగ్గైపోయెనోగాని, యి
స్త్రీ ! నేనే మహాబత్తునన యొడ వేరే చెప్పనేలా ? పరా
ధీనత్వంబును దెంచి, హిందువులశక్తిన్ బెంచి, స్వాతంత్ర్యధం
కానాదంబు దిగంతరాంతర పరిక్రాంతంబుగాఁ జేయనే ?—

ఆప్రవృత్తి పట్టి యంత్రము. వానిసృష్టికి అర్థంలేదు ;

గీ. బుద్ధియున్నచోట భుజబలంబుండదు ;
యుక్తియున్నచోట శక్తిసున్న ;
రెండునొక్కచోట నుండుట దుర్లభ్యము
"బమ్మ, వానికేమి దిమ్మతెగులొ ?" !—

మహాబత్ ఖాను చేత చావకుండ ఆనాడు జహాంగీరును తప్పించింది ఆ బ్రహ్మయే. ఆ జహాంగీరునే మళ్లీ ఇప్పుడు మూడు నెలలనుండీ మన్యజ్వరంతో మంచంపట్టించింది ఆ బ్రహ్మయే. ఆ సృష్టిలో మహాబత్తుఖానుకంటే మన్యజ్వరం ప్రశస్తమని తోచిందా ? అదుగో ! రాచనగరంతా వైద్యులమయమైపోయింది. పాలకేలు ప్రపాదలా-కనుపుపచ్చ హకీములు వామనచాయ భిషక్కులు - చూస్తే సమ్రాట్ జహాంగీరు మాపోరేపో స్వర్గయాత్రకు బయలుదేరేట్లే కనపడుతుంది. దానితో ఒకవంక సమ్రాజ్ఞీషహర్యార్లు, ఒకవంక షాజహాన్ మహాబత్ ఖాన్లూ ఒకరిమీద ఒకరు ఢంకా కొట్టుకొంటారిప్పుడు. ఆ రెండు పక్షాలలో మనదే పక్షమో ? !—తీవ్రంగా ఆలోచించాలి. (పోబోయి నేపథ్యంవంక చెవి ఆనించి వింటూ) అదుగో ! అదుగో ! రోదనకరాళం నిండిపోయేటట్లు రోదనధ్వని ఆరంభమైందిరాచ నగరులో. (మళ్లీ శ్రద్ధగా వింటూ) హారహారా ! హారహారా ! చలేగయా. సమ్రాట్ జహాంగీర్ చలేగయా. ఏక్ దం ఉపర్ ఉడ్ గయా. అచ్ఛా సమ్రాట్కీ ఆఖరీదర్శనా కర్నే జావుంగా.

(నిష్క్రమణం)

రంగం నాలుగు

శూన్యదర్బారు మంటపం. శూన్యసింహాసనం. సర్వం శూన్యం. తలవిరియ బోసుకొని దీనస్వరూపంతో ప్రవేశం నూర్జహాన్. వెంట మోతికూడావుంది —

నూర్జ—(అన్నివైపులా తేరిపార చూస్తుంది. శూన్యం. నిశ్శబ్దం.) హాయిరే ! లోగయా ! దర్బార్ హోగయా సునసాన్ ! సింహాసన్ మే బైటాహై శూన్యవిరాణా ! జగత్కా జ్యోతి జహాంగీర్ మిట్ గయా ! గయా మేరీఆశా ! గయా మేరీశోభా ! గయా మేరిసర్వస్వ !

మోతి—అమ్మా ! మీరేఇలా అధైర్యపడితే, ఇంక మాబోటి అల్పజీవులగతి ఏమి కావాలి ? తల్లీ ! ధైర్యం తెచ్చుకోండి !—ధైర్యం !

నూర్జ—ధైర్యం !—నేను ధైర్యంతోనే ఉన్నా ! భర్తృమరణానికి నాకనులు వెడిఅశ్రువులు రాల్చాయా ? ? లేదు _ నాహృదయం శతధా భిన్నభిన్నమైందా ! లేదు—నాతనువు మోకాలునడ్డికి మోడువలె నేల్రవాలిందా ?—లేదు ! - నిజం _ ! ఔను - నాదేనుమీ ధైర్యం. కానీ మోతీ !— నాధైర్యాన్ని చూస్తే నాకే ఎందుకో భయం కలుగుతున్నది.

మోతి—ఎందుకు తల్లీ !

నూర్జ—ఇంతటి ధైర్యం స్త్రీజాతికి అసహజమేమో !

మోతి—అమ్మా !

నూర్జ—లేక—నేను స్త్రీని కానా ?

మోతి—ఎంతమాట !

(వంది ప్రవేశించి బందగీచేసి మౌనంగా ఉంటాడు.)

నూర్జ — వందీ ! నాకుసంబంధించిన ఏదో ఒక సరికొత్త అభాగ్యరేఖ నీముఖం మీద ముద్రితమై కనిపిస్తున్నది. చెప్పు! — ఎట్టి ఘోరవార్త వినడానికైనా ధైర్యంవుంది! చెప్పు ! —

వంది — ఖుదావంద్ ! మహబత్‌ఖాన్ గారి సహాయంతో షాజహాన్‌సాహెబ్ గారు పెద్దఫౌజుతోవచ్చి మనఖిల్లాను ముట్టడిచేసి బడాజోర్‌సే యుద్ధం షురూకియా.

మాగ — (ప్రవేశించి బందగీచేసి) ఖుదావంద్! మీఅన్న ఆసఫ్‌గారుభీ, షాజహాన్ పక్షంలోచేరి మనకీ మీద లడాయి చేస్తున్నార్.

నూర్జ — ఆసఫ్‌కూడా !

మాగ — జీ, హాఁ ! ఆజ్ఞాదీజియే !

నూర్జ — అచ్ఛా ! తుంలోగ్‌జావ్ ! జాకర్ సబ్‌ఫౌజోంకో, సబ్‌సేనాపతియోంకో బోలో, షాజహాన్‌సే యుద్ధ్‌కర్నా ! సామ్రాజ్య రక్షకర్నా ! జావ్.

(వంది మాగధుల విష్క్రమణం)

నూర్జ — మోతీ ! నీవుపోయి షహరియారును వెంటనే పంపించు.

(మోతి విష్క్రమణం)

నూర్జ — (చేతులు వెనక్కి కట్టుకొని తీవ్రయోచనతో అటూఇటూ పచారుచేస్తూ) భారతాధీశ్వరీ ! నీవింకనూ సజీవురాలవై యున్నసంగతి ప్రపంచం మరచిపోయిందా? లేదు !— కాని నీశక్తి నిర్మూలమై పోయిందని ప్రపంచం భ్రమపడుతోంది. నిశ్చయం. అందుచేతనే, నీశత్రుబృందం యింతనిర్భయంగా, ఇంత నిరాఘాటంగా విజృంభించింది ! హా హా హా ! రాణి యేఁకీ రాణీ !—

మ. కొనగోటన్ పువుబంతివోలె భరతక్షోణిన్ దుటారించిమీఁం
టిన నీపైఁబడవచ్చె నాప్పినయదే ! ఢిల్లీశ్వరీ !-చూడు ! తె
త్కన దుత్తుంగ తరంగమిక్కి జయనృత్యంబె ప్రదర్శింతువో !
వనితల్ దుర్బలలన్న సూక్తియె నిజంబై దానిలోమ్రగ్గెదో !

షహ — (ప్రవేశించి బందగీచేసి) సమ్రాజ్ఞీ ! నన్నుపిలిపించిన కారణం ?

నూర్జ — షహార్యార్! మీనాయనగారు ఒక మరణశాసనంవ్రాసి నాకుయిచ్చారు. ఆ శాసన ప్రకారం ఈభారతవర్షానికి ఇకనీవే సమ్రాట్టువు !

షహ — నేనా ! సమ్రాట్టు !

నూర్జ — కాని, నీతండ్రిగారి ఆశయానికి విరుద్ధంగా నీఅన్న షాజహాను ఈసింహాసనం కోసంవచ్చాడు.

షహా—రాకుండునా మరి ?

నూర్జ— మన సైన్యాన్ని, మన సేనా నాయకులను యుద్ధానికి పంపించాను. సమ్రాట్టువు కాబట్టి, నీవు సర్వసైన్యాధిపత్యం వహించి సంగ్రామం చేసి, షాజహానును నిర్జించి సింహాసనాన్ని రక్షించుకో -

షహా—యుద్ధమా ! నేను !

నూర్జ—మారుమాట చెప్పవద్దు ! వెళ్లు ! సత్వరం (వెలుపల రణభేరి నినాదం) వహ్ సునో షాజహాన్ కా రణభేరీ సునో ! జావ్! అభీ జావ్ ! ఉస్ ద్రోహీ దుష్మనోంకో మారో ! ఖరాబ్ మారో !—

షహా—సమ్రాజ్ఞీ ! ఇది నీ నిశ్చితాభిప్రాయమా !

నూర్జ—ఔను.

షహా—నేను నా అన్నతో యుద్ధం చెయ్యక తప్పదా ?

నూర్జ—తప్పదు. వెళ్లు సత్వరం !

షహా—సరే, లైలా అంగీకారం కూడా తీసుకొని వెడతా.

నూర్జ—లైలా అంగీకారమా ? సమ్రాజ్ఞిని నేను గాని లైలా కాదు.

షహా—పోనీ-ఆమెను ఒక్కసారి చూచి వెడతా.

నూర్జ—అందుకు మా యాజ్ఞ లేదు.

(మళ్లీ రణభేరీ నినాదం)

షహా—ఆమెను మళ్లీ చూస్తానో లేదో ?

నూర్జ—అధీరుడా ! శత్రుధంకానాదం చెవిని పడితే నే కదం తొక్కుతూ కదన రంగానికి లంఘించటమాని జనానాలో కూర్చొని కల్లాపాలు చేస్తావంటావా !

షహా—సమ్రాజ్ఞీ ! లైలా నాతో ఏమి చెప్పిందో మీకు తెలియునా !

నూర్జ —నేను వినదలచుకో లేదు.

షహా—"మా అమ్మ" నీకో ఒక రాక్షసి ఆవేశించింది అందుచేత ఆమె ఏ మానవ కృత్యం చేయబోయినా చివరకది రాక్షసకృత్యంగా తయారవుతుంది" అని చెప్పింది.

నూర్జ—అది ఒక అజ్ఞ రాలు —నీవొక అపాత్రుడవు.

షహా—సరే—మీకు కోపం వద్దు. తెలిసీ తెలియక ఏదైనా భాషించినా, క్షమించండి. ఇక యుద్ధానికే వెడతా. సమ్రాజ్ఞీ ! సెలవు. (పోతూ) లైలా ! నిన్ను చూస్తానో లేదో ? (నిష్క్రమణం)

నూర్జ— (పోతూవున్న షహార్యారు వంక చూస్తూ నిట్టూర్పు విడుస్తూ)

కాళచూస్తే ఓడు. వదిచూస్తే తోతు, తరుణోపాయం! అయోమయం—— —హాంఝర్
నూర్జహాన్ ! నీకధ ఎంతలో ఎలామారిపోయింది ! — ఎంతిలో ! —

సీ: దప్పికొంటివికదా తతమహారాజ్యాధి
కార సుధాపాన కాంక్షమరగి
జాయవైతివికదా జగదేకమండితా
ఖండల భారతమండలునకు
అనుభవించితికదా అఖిలజగత్తులో
ననితరస్త్రీలభ్య మగు విభవము
వెలయించితివికదా విశ్వగోళమునందు
యుగయుగంబులనిల్చియుండు కీర్తి

అట్టినీకధ యెంతలో పట్టువిడిచె !
పతికిమరణంబు—సుతకు నీపై శతంబు
తల్లు దనద—సేన యనాధ—అరుల బాధ !
భళిరె ! ఏమాయె నీప్రజ్ఞ భరతరాజ్ఞి !

మోతి— (ప్రవేశిస్తూ) అమ్మా ! రాజకుమారుణ్ణి యుద్ధానికి పంపించారా ?
నూర్జ—పంపించా !
మోతి—అయ్యయ్యో !
నూర్జ— ......నోరుముయ్ !
మోతి—బాగా యోచించే పంపారా ?
నూర్జ—(ఉలికిపడి) ఏమన్నావే ?
మోతి—బాగా యోచించే పంపారా అని.

నూర్జ—అంటే—నేను ఉన్మత్తురాలనైతినవేవా ర నీవరకూ వచ్చిందా ?
మోతి—తల్లీ ! ఏఒక్కరిక్షేమంమీద మీమాతాపుత్రికల భావిజీవితమంతా ఆధారపడివుందో, ఆ ఒక్కటినీ ఇంతఅనాలోచితంగా—అంత అపాయకరమైన ఘట్టంలోకి [illegible]పంపటం అంత శ్రేయస్కరం కాదని నాచిన్నబుద్ధికి తోచింది.
నూర్—దానీ !—

మోతి—నేను దానీనే. కాని యజమానురాలి శ్రేయస్సుకోసం స్వప్రాణం అర్పించ డానికైనా సిద్ధపడి ఇంతనిర్భయంగా మాటలాడుతున్నా ! అమ్మా ! మహారాణ్యరుగాటని

సంగ్రామరంగంనుంచి వెంటనే పిలిపించండి ! మీక్షేమంకోసమే! మీఅభ్యుదయంకోసమే చెబుతున్నా—

నూర్—(మోతీ పూర్వోక్త సంభాషణ చేస్తూవుండగానే నూర్జహాన్ ఒకకొరడాను వెతికిపట్టుకొనివస్తుంది ఆకొరడాతో మోతీనికొడుతూ) దాసీ ! బానిస ! బాందీ ! గులాం ! సమ్రాజ్ఞికి సలహాచెప్పేటంత సాహసంవచ్చిందా నీకు ?—నీకు!—నీకు—నీకు ! (అంటూకొట్టి మోతీని తరిమివేసి, కోపఘూర్ణితమైన ఆవిత్తావస్థలో చిందులుత్రొక్కుతూ) లైలా మొదలు దాసీవరకున్న వెఱ్ఱివానిని చేసి గేలికి ఆరంభించారు ! —నాకువెఱ్ఱిలేదు ! లేదు ! లేదు !—ఇది దర్బార్ !—నేనుసమ్రాజ్ఞిని !—నాపేరునూర్జహాన్ ! నూర్—జహాన్—మూడక్షరాలు!—నిశ్చయం !—హి హి హి !—నాకట! వెఱ్ఱియట! వెఱ్ఱి !—

(లైలా ప్రవేశం)

లైలా—సమ్రాజ్ఞీ ! నీకునిజంగా వెఱ్ఱియెత్తింది, నీవు వెఱ్ఱియెత్తిన ఆడపులివి

నూర్—లైలా! (ఉద్రేకం ఉబికి ఉబికివస్తున్నది, రక్కసపట్టుతో దాన్ని నిగ్రహించుకొంటూ) లైలా ! నీకుకూడానేను ఆ అకారినయ్యానా ?

లైలా—నాభర్తను యెందుకుపంపించావు యుద్ధానికి ?

నూర్—యుద్ధంకేనిరాచరికం పృథ్విలోఅభావపదార్థం కదా లైలా !

లైలా—మాభార్యాభర్తలకు అవసరంలేని యీ యుద్ధవ్యాసంగం నీకెందుకు ?

నూర్—మీకెందుకు అవసరంలేక పోయింది ?

లైలా—అన్యాయంఎల్లప్పుడు అనవసరమే !

నూర్—అన్యాయం ! నీనోటివెంట—ఈనాటికి—ఇట్టిమాట !—లైలా ! తల్లియెడల ద్రోహమా !

లైలా—ద్రోహమా ! నేను ? నీయెడల ?

నూర్—కాదామరి ? బెంగాల్ రాజవంశ నిర్మూలనంచేయడానికి అనాడునాచేత శపథంచేయించావు, నన్ను పిశాచినిగమ్మని ప్రేరేపించావు. నాకుచేదోడు వాదోడుగా వుంటానని వాగ్దానం చేశావు. ఇప్పుడుఇదంతా అనవసరమనీ-అన్యాయమనీ అంటున్నావు, న్యాయమా లైలా !

లైలా—ఔను. అనాడుఅన్నా. నిజమే. కాని—పిశాచకృత్యాలింత భీకరంగా—ఇంతజుగుప్సాకరంగా ఉండగలవనే ఊహ నాకప్పుడు తోచలేదు.

నూర్—మరి—ఇప్పుడుతోచినా ఇకఫలితంలేదు.

లైలా—లేదా ?—ఏం ?

నూర్—పాత్రధారణ పరిసమాప్తం కావచ్చింది. జీవితఖేలనం చిట్టచివరి ఘట్టంలోకి ప్రవేశించింది.

శైలా—అంటే—నావహరియాతననుకూడా—

నూర్జ—ఔను, ఏ పైశాచికబుద్ధిని నీవు నాయందు ప్రేరేపించావో, ఆబుద్ధియే కంపించింది నీభర్తను యుద్ధరంగానికి. మరి—ఫలితం ఎట్లున్నదో ! — నేను ఏమానవ కృత్యంచేసినా చివరకు అది రాక్షసకృత్యంగా తయారవుతుందని నీవే అన్నావటకదా ?

శైలా—ఔను, అందబద్ధమేమివుంది ?

నూర్జ—కాబట్టి—షహార్యారు విషయంలో మాత్రం అబద్ధమెందుకవుతుంది?

శైలా—అంటే ? నాభర్తకు హానిరాగలదని తెలిసీపంపించావా యుద్ధానికి ?

నూర్జ—నీభర్తకు హానివస్తే నీకేమి శైలా?

శైలా—(తెల్లబోతుంది) అమ్మా ! అమ్మా! నీమాటలు నీవైఖరి నాకేమో అనిర్వాచ్యమైన భయోత్పాతం కలిగిస్తున్నవి.

నూర్జ—శైలీ కా ! నీసంకల్పం— నాసంకల్పం— ఘోర ప్రతీకారం ? దారుణ ప్రతిహింస ! మరచితివా ? నీతండ్రి వధకు—నా షేర్ ఖాను హత్యకు—ప్రతిహత్య ! వధి రాత్రులు ! హా హా రవాలు ! అనంతవిశ్వ విశ్వంభరా ప్రతిధ్వనిత రోదన ధ్వాన పరంపరలు!

శైలా—(వణికిపోతూ) అమ్మా! అమ్మా ! —వద్దు !—ఇకవద్దు ! విస్మరించు పూర్వగాధ ! నిగ్రహించు నీ క్రోధం ! అమ్మా !—

నూర్జ—అసంభవం !

శైలా—నాకోసం ! నాకోసం ! అమ్మా !

నూర్జ—నీకోసం ! నీకోసం ?—ఎవరునీవు ? — నాకు తెలియదు ! పో !— నా ఆవేశ్యానికి ఈ లోకంలో నాకు ఒక్కరూలేరు ! పో —పో ! —

శైలా— (అకారణంగా తల్లిని గట్టిగా కౌగిలించుకొని మా ! మా ! మా ! అంటూ ఏడుస్తుంది.)

నూర్జ—నహీ ! మైతుమ్హారీ మా నహీహూఁ ! మైనూర్జహాఁ హూఁ!

శైలా—నహీ ! మా ! తుం మేరీ మా హో ! మేరీ మా మెహర్ ! మేరీ మా మెహరున్నిసా!

నూర్జ— ...... మెహెర్ ! ... మెహెర్ !

శైలా—హాఁ ! మైతుమ్హారీ బేటీహూఁ— అభాగిని శైలా హూఁ

నూర్జ—మెహెర్ ! - శైలాకీ మా...

లైలా—అమ్మా ! అమ్మా ! నీకు నేనే దుఃఖం చేశాను. నిన్ను నేనే రెచ్చగొట్టాను. తప్పునాదే, తెలుసుకున్నా. కాని అమ్మా ! పసిదాన్ని. లోకానుభవంలేదు. నాకు సహాధ్యాయను భర్తగావిధించావు. అతణ్ణి మొదటమొదట గాఢంగా ద్వేషించా. కాని ఆయనయందుగల ఏదో ఒక అస్పష్టమానసిక సౌందర్యం నన్ను మారిమి చేసుకొంది. క్రమంగా ఆయనయందు అగాధ ప్రేమను అలవరించింది. అమ్మా ! ఇప్పుడు నేను స్త్రీని—ప్రేమిని—అబలను ! ఆయనలేకపోతే ఇప్పుడు నాకు జగమేలేదు. అమ్మా ! నాసహాధ్యాయను నాప్రేమమూర్తిని మళ్లీ నాకళ్లకు చూపించు — వెంటనే యుద్ధరంగంనుంచి ఆయన్ని పిలిపించు. అమ్మా !

నూర్—ఎవరక్కడ ?

(మోతీ ప్రవేశం)

నూర్—మోతీ ! శరవేగంగల అశ్వాన్ని ఆరోహించి, వాయువేగంతో సహాధ్యాయను కలుసుకొని మనోవేగంతో ఇక్కడికితీసుకురా ! ఊఁ ! దౌడ్ ! నీకు గొప్ప బహుమానం.

(మోతీ నిష్క్రమణం)

నూర్—లైలా ! మేరీప్రాణ్ ! మేరీసర్వస్వ ! ఆనంద్ రహో ! తుమ్హారీ స్వామీ తుంకో మిలేగా ! అవశ్య మిలేగా

లైలా—మిలేగా ? మిలేగా ? మేరీస్వామీ మేరీప్రేమ్‌కాదేవతా మిలేగా ? హాహా ! ఆనంద్ ! ఆనంద్ !

(ఆనందంతో కూనిరాగం పాడుతుండగా "అమ్మా ! అమ్మా !" అంటూ మోతీప్రవేశం, దానిపిలుపూ దానిముఖభావమూ చూడగానే లైలాపాట లైలాగొంతుకలోనే ఆరిపోతుంది)

నూర్జ—ఏమే-

లైలా—ఏమిజరిగింది ?

నూర్జ—మోతీ !-

లైలా—నాపతి ?

నూర్జ—మాట్లాడు-

లైలా—మోతీ-

మోతీ—హత్యజరిగిందమ్మా !—హత్య-

లైలా—హత్య !-

నూర్—ఎవరు ? ఎవరిని ?

మోతీ—సంగ్రామసింహుడు_షహార్యారును-హ-త్య—

నూర్—సంగ్రామసింహుడు షహార్యారునా ?

లైలా—షహార్యారునా ?-నాషహార్యారునా !—హత్య ?

మోతీ—యుద్ధానికిపోతూవుంటే-- సంగ్రామసింహుడు -- వెనుకనుండివచ్చి--అయ్యగారిని పిస్తోలుతో కాల్చి--చంపివేశాడట ! వందిమాగధులు ఆయనను మోసుకొని వస్తున్నారు ! అదుగో !

(వందిమాగధులు షహార్యారును మోసుకొనివచ్చి దింపుతారు.
షహార్యారు ఒంటినిండారక్తమే, ఇంకాకొనవూపిరివుంది.)

లైలా—హాయిరే ! మేరేస్వామీ ! (అంటూఅతనిమీద పడిపోతుంది)

షహా—లైలా ! నన్ను చంపిన సంగ్రామసింహుణ్ణి — నేనుతిరిగి — చంపలేక పోయినా—వాణ్ణి—పట్టుకొని— పెనగులాడి — చివరకు ఈఆయుధంలాక్కొని—తీసుకువచ్చా ! — చూడు ! (అంటూ పిస్తోలును లైలాకుయిస్తూ) లైలా ! నేను నీ వనుకొన్నంత—అసమర్థుణ్ణి—కానునుమా ! (నవ్వుతూ)—వెళ్తా ! లైలా !—సెలవు!

(మెడ వాలిపోతుంది, మరణం.)

లైలా—(షహార్యారును తేరిపారజూస్తూ) గయా ! గయా ! మర్ గయా ! మేరేస్వామీ ! మేరేదేవతా ! — అచ్ఛా ! అబ్ క్యాకర్నా ? — క్యాకర్నా ? (పిస్టలుకేసి తదేకదృష్టితో చూస్తూ) హహహ ! — క్యాకర్నా ! — మర్నా ! — మర్నా ! (పిస్టలు తనకేసి గురిపెట్టుకుంటుంది)

నూర్జ—లైలా ! లైలా ! —

లైలా—మర్నా ! (పేల్చుకొని షహార్యారుమీదపడి చచ్చిపోతుంది.)

నూర్జ—లైలా ! — లైలా ! — లైలా (అంటూ లైలామీదపడి దేహమంతా తడివి చూస్తుంది.) గయా ! లైలాభీగయీ ! సమాప్త్ ! సమాప్త్ ! (లైలా చేతిలోవున్న పిస్టలు తీసుకుంటుంది.) సమాప్త్ ? సమాప్త్ హోనేకో అభీ ఏక్ హత్యా బాకీహై ! ఆత్మహత్యా ! సంగ్రాం ! ఏకాంమాక్ తుమ్హారీహై ఔర్ అచ్ఛీమారీ హై !— (పిస్తోలు తనగుండెలకు గురిపెట్టుకుని) మేరే షేక్ ఖాఁకో, షహార్యారోంకో, లైలాకో, జైసాతుమ్ మార్ దియా వైసాహమ్‌కోభీ మారో ! (పిస్టలు పేలదు.) మారో ! (రెండవ సారికూడా పేలదు. దానిలో గుండ్లు అయిపోయినవి.) మారో ! తుం మారో నహీహై క్యా ?— హి హి హి — తూ అచ్ఛీ మారీహై ! మగర్ తుంనే బడీమారీ హైహై ! ఇస్‌లియే డర్ ఢర్ హోకే తుమ్ తుమ్హారీకామ్ బిల్‌కుల్ భూల్‌గయా ! అచ్ఛా !

ఏకామ్ తుంసే నహీ హోసకేగా తో, మైతుమ్హారీ మాలిక్‌కా పాస్ జావుంగీ ! ఉన్సే అవశ్యహోగా! జావ్ తుం! (విసిరిపారేస్తుంది) సంగ్రాం ! సంగ్రాం ! కహాఁహో తుం ? కహాఁహో !—ఆవో ! ఆవో ! మై అకేలీహుఁ !ఆవో ! మగర్ - దేఖో ! తుమ్హారీ కహాలీబందూక్, మేరే ప్రియజనోంకే ప్రాణ్ ఖా ఖాకే పేట్ భర్ కే ఏక్‌దమ్ సోగయా ! బులియా ! లావో ! దూస్రాబందూక్ ! దూస్రా నహీ హైతో, లావోలాఠీ ! లావో పత్థర్ ! లావోకుఛ్ ! లావో ! మారో మారో ! మారో !—మారో !

(అంటూ పోతూవుండగా ఒక స్తంభానికి మొగం కొట్టుకొని నెత్తురు పారుతుంది.)

(తెర)

రంగం ఐదు

కోటవెలుపలి ప్రాకారంవద్ద రణమైదానంలో ఒకదృశ్యం

(ఖడ్గహస్తులైన ఆసఫ్‌ఖాను, షాజహాను ప్రవేశం.)

ఆసఫ్—రాజకుమారా ! కోటలోపలి క్రొత్తవార్తలువిన్నారా ?

షాజ—ఏమది !

ఆసఫ్—సమ్రాజ్ఞి నూర్జహానుకు పిచ్చియెత్తినదట !

షాజ—పిచ్చి ! సమ్రాజ్ఞీకా ?

ఆసఫ్—సంగ్రామసింహుడు షహార్యారును హత్యచేశాడట !

షాజ—షహార్యారునా ! హాయిరే మేరేబద్‌నసీబ్ భాయీ !

ఆసఫ్—షహార్యారుమరణానికి సహింపలేక లైలా ఆత్మహత్యచేసుకుందట ! అందుచేత సమ్రాజ్ఞీకి గతిపోయింది, కాబట్టి మతికూడా పోయివుంటుంది!—

షాజ—ఎంతటి దుష్ప్రాప్తి—

(అంటూవుండగా మహాబత్‌ఖాను ఖడ్గహస్తుడై కతిపయపరివారంతో ప్రవేశం)

మహా—భారత్ సమ్రాట్ షాజహాన్కీ జయ్‌హో ?

అందఱు—భారత్ సమ్రాట్ షాజహాన్కీ జయ్‌హో !

మహా—జహాఁపనా ! సంగ్రామం పరిసమాప్తమైంది. హతశేషమైన శత్రుసైన్యం మనశరణుజొచ్చింది. విజయలక్ష్మి పూర్తిగా వశమైంది. ఇకదుర్గప్రవేశం, సింహాసనారోహణం, మిగిలియున్నవి.

అందఱు—భారత్ సమ్రాట్ షాజహాన్కీ జయ్‌హో !

(అంటూవుండగా చచ్చినదత్తెదూడవలె సంగ్రామ సింహుని కర్రకు వ్రేలాడ గట్టి మోసుకొని ప్రవేశం వందిమాగధులు. సంగ్రామసింహునిదింపుతారు, కట్లువిప్పుతారు, దుమ్ము దులుపుకుంటూ సంగ్రామసింహుడు లేచినిలబడతాడు)

వంది—బందగీజహాఁపనా ! షహర్యార్ సాబ్కీ ఖూనీసేకింది, ఈహరాంజాదా!

మాగ—హడ్డీ పట్వాలిఅని బడీఖుషీసేకాం జహాఁపనా !

వంది—హాలాక్ కోసం ఫిల్లిలాగ హాత్కీ హాక్కీ బేజార్ హుయ్యాం జహాఁపనా!

మాగ—ఆఖేరుక్ హోశ్కీజాగాలో వాసనాపట్టాం జహాఁపనా !

వంది—సగ్లాసగ్లా హెక్కా హెక్కా చేరి మారెండు కలపాగాల్ కల్పి, తాడులాగ చేసి ఏక్‌దమ్ హిసిరేయేసి, హడ్డీ కాళ్లురెండు గట్టిగాబిగించాం జహాఁపనా !

మాగ—హడ్డీదున్నాలాగా హొంద్రు హొంద్రుకర్కే ఏక్‌దం నేలామీద బోర్లపడ్డాడ్ జహాఁపనా !

వంది—హవ్డూర్ఘుట్‌న హీప్రూమీద హాక్కీ మాతీమీదఖోట్టి ముకర్కే సేలరాని కాళ్లుగీళ్లు సేతుల్ గీతుల్ తక్కడ్‌సే బందోబస్తుకర్కే సచ్చిపోయిన బఱ్ఱెమూడాలాగ్గా ఈ లక్డీకీ ఖట్టీ తెచ్చి హుజూర్ కే సామ్నే హాజర్ చేశాం జహాఁపనా!

షాహ—అమూల్యమైన మీ సేవకు మా ప్రశంస.

వంది } బందగీ
మాగ }

షాజ—సంగ్రాం ! షహర్యారుయెడల ఆరాత్మన కృత్యం చేసింది నీవేనా ?

సంగ్రాం—నేనే జహాఁపనా !

షాజ—ఎందుకు చేశావు ?

సంగ్రాం—మీకోసమే జహాఁపనా.

షాజ—సంగ్రాం ? ! —

సంగ్రాం—ఔను. మీకూ మీ సింహాసనానికీమధ్య ఎన్నటికీ ఏ అంతరాయమూ రాకుండా మార్గంలోవున్న ముండ్లన్నిటిని ఏరి కోరి పెకలించి పారేశాను జహాఁపనా.

షాజ—మరికొన్ని ఘోరాలుకూడా చేస్తివారేమి ?

సంగ్రాం—మీయన్న ఖుస్రూగార్కి ఇద్దరు కొడుకులున్నారుకదా జహాఁపనా! ఆయిద్దరినీ ఇంతకుముందే సఫాచేసివచ్చాను. మీతమ్ముడు షర్యారుకి మరొక యిద్దరు కొడుకులున్నారు—వారినికూడా నిశ్శేషం చేశాను జహాఁపనా ! మీ తోవలో ఇక పూచిక పుల్లకూడాలేదు—సాఫ్ ! బిల్‌కుల్ సాఫ్ !

షాజ—అరెరె ! కైసా భయానక్ హత్యాపరంపరా ! కైసా పిశాచ్ కా భీభత్స నర్తనా ! సంగ్రాం ! —

సంగ్రాం—జహాఁపనా !

షాజ—నేనింకా నమ్మజాలను. ఈ హత్యలన్నీ నీవు నిజంగా చేశావా ?

సంగ్రాం—నా ప్రభువుకు నేచేసిన అమూల్యసేవను కప్పిపుచ్చుకోవలసినంతకష్టం నాకేమి వచ్చింది జహాఁపనా !

షాజ—తుచ్ఛుడా! నీవు చేసిన యీహత్యలన్నిటిని ఆమోదించి, హర్షించి, నిన్ను బహుమానింపగలనని ఊహించితివా ? — — నీవు మానవుడవు కావు ! దానవుడవు! సంగ్రాం! ఈ లోకంలోగల శిక్షలలో నీకేది అర్హమో నాకు స్ఫురించుటలేదు. మంచిది. వందీ ! మాగధ్ ! ఏ పిస్తౌల్ లేజావ్ ! ఇస్ పాపీకో బాహర్ లేజాకే గోలీసే మార్ దో !

(వంది పిస్టలు అందుకుంటాడు)

(వందిమాగధులు చెరొకచెయ్యి పట్టుకొని సంగ్రామును ఈడుస్తారు)

సంగ్రాం—జహాఁపనా !

షాజ—చుప్—

సంగ్రాం—నా సేవకు ఇదా బహుమానం ?

వంది—ఆవోజీ రాజాసాహెబ్ !

మాగ—చలోజీ గ్రాం సింగోజీ !

సంగ్రాం—అరెరె ! ఆ మహారాష్ట్ర అప్పడాల వ్యాపారం మానుకొని ఈ మహారాజుల సేవలోకి మరిపోయి దిగాను కదా !

(వందిమాగధులు సంగ్రామును లాక్కుపోతారు)

(తెరలో, గుండుప్రేలినశబ్దం వినిపిస్తుంది)

షాజ—మామాజీ ! ఇక దుర్గ ప్రవేశము చేయుదమురండు. మహాబత్ ఖాన్‌జీ ! నావిజయానికీ, నా అభ్యుదయానికీ, నా జీవితానికి కూడా మీరే మార్గదర్శకులు. దుర్గప్రవేశంలో మొదటి అడుగు మీచేత పెట్టించి మీ యెడల నాకుగల భక్తిని కొంతవరకైనా ప్రకటించుకొని తృప్తిపొందెదగాక. ఖాన్‌జీ ! ముందునడవండి !

అందరు—జయహో ! హింద్ కా సమ్రాట్ షాజహాన్‌కీ జయ్‌హో !

(నిష్క్రమణం)

రంగం ఆరు

దర్బార్ మంటపంలోకి నూర్జహాన్ ప్రవేశిస్తుంది. పిచ్చివేషం. పిచ్చిచూపు, పిచ్చినవ్వు-వెంట మోతీకూడా కనిపెట్టుకొనివుంది. నూర్జహాన్ ఒకబొమ్మను ఎత్తుకొనివున్నది. ఆబొమ్మతన చంటిబిడ్డ లైలాఅనిఆమెఊహ. లైలాఎందుకో పోయిబిడ్డ ఏడుస్తుందట! అంతవేదన నూర్జహాన్కు ఆందోళన, విసుగు, అసహాయత్వం అన్నీ ఏకకాలమందుకలిగి ఉన్నాయి! మోతీచేతిలో ఒక పూల తొట్టివున్నది. అదిలైలా ఉయ్యాల!

నూర్జ—ఏడవకు లైలా! ఏడవకే! ఇదిగో ఇదిగో ఊపుతున్నా! ఏడుస్తావెందుకు!—లైలా! నాలైలా—నాముత్యం! నాపువ్వు! —ఏడవకమ్మా! ఏడవకు! అబ్బబ్బా!—ఏమేమిటి? ఎంతఓదార్చినా ఊరుకోదు!—పోనీ! మీనాన్నగారిని పిలిచేదా?-నాథా! నాథా! మనలైలా పిలుస్తున్నది!-ఎండనాథా! -ఎవరూపలకరేమి?_దాసీ! లైలా కన్నీరుపెట్టుకున్నాదో పిలుస్తున్నా.. పిలువవే!-వారిపేరు మరిచిపోయావా ఏమి?_ముబారక్!-నత్యూకూ) వారిపేరుఖుర్రంఖాన్-షేర్ఖాన్, ఉహూ!-పిలు ఏమి!_ పలుకలేదా! రాలేదా!-అయ్యో అయ్యో!_బిడ్డా!-ఏడవకు! ఏడవకు! పోనీ! దాసీ! దాసీ! ఈ ఉయ్యాలయెత్తుకురా! జోలపాడి నిద్రపుచ్చుతా! ఆఁ-నెమ్మది నెమ్మది.- పువ్వులు రాలిపోకుండా! ఆఁ!_అది! (బొమ్మను తొట్టిలో పడుకోబెడుతూ) ఇకపడుకో! బిడ్డా! పడుకో! ఏడవకు! మీనాన్నగారు వస్తారులే అమ్మొస్తారు! బజ్జో! నాచిట్టి బజ్జో! (అనిఊపుతూ పాటపాడుతుంది.)

(అంటూఊపుతూ, పాడుతూ తానుకూడా నిద్రపోతుంది.)

(అబుల్‌అసఫ్‌ఖాన్, మహబత్‌ఖాన్, వందిమాగధ, సామంతదండనాథులు ఇతరపరివారం వెంటవస్తున్న షాజహాన్ ప్రవేశం)

మహ—సమ్రాట్ షాజహాన్కీ జయ్‌హో!

అంతా—సమ్రాట్ షాజహాన్కీ జయ్‌హో!

షాజ—మహబత్‌ఖాన్‌జీ! ఈ సమ్రాజ్ఞి ఇట్టిదీనావస్థయందుండగాచూచి, నా హృదయము [illegible] పోతున్నది.

మహ—[illegible] —సమ్రాట్! [illegible] —[illegible] ! ఇంకో! ఇక్రాం సలాం! [illegible] భారత పీఠం! ఇక ఆమెకు చింతేల?

అంతా—సమ్రాట్ షాజహాన్కీ జయ్‌హో!

నూర్జ—(ఉలికిపాటుతో లేస్తుంది.) క్యాహై ఏగడబిడ? కౌన్‌హైతుమ్ లోగ్? క్యోం ఆయే? (అంటూలేచి తొంగిచూసి పరీక్ష చేస్తుంది. మహబత్‌ఖాన్ చేతిలో

కిరీటం కనిపిస్తుంది.) ఏక్యాహై కిరీట్? తుంకో కైసామిల్ గయా ఏ కిరీట్? కౌన్ హై తుం? — కహాఁ! — తుం రాజకుమార్ హో? — (మహాబత్ ను పరీక్ష చేస్తూ) రాజకుమార్! తుం! ఇహి! కహీ! ఏ కిరీట్ తుమ్హారే కహీహై లావ్ ఇధర్, లావ్ (అంటూ మహాబత్ ఖాన్ చేతిలోని కిరీటం తీసుకోబోతుంది. మహాబత్ షాజహాను వంక చూస్తాడు. షాజహాన్ తలవూపుతాడు.) లావ్! (మహాబత్ ఇస్తాడు. కిరీటాన్ని తదేక దృష్టితో పరీక్ష చేస్తుంటుంది.)

షాజ—సమ్రాజ్ఞీ!

నూర్జ—సమ్రాజ్ఞీ! కౌన్ హై సమ్రాజ్ఞీ!

షాజ—ఆప్!

నూర్జ—మై? హాఁ హాఁ — జరూర్! మై సమ్రాజ్ఞీహూఁ — సమ్రాజ్ఞీ అచ్ఛా — సమ్రాజ్ఞీసే తుంకో క్యాహోనా? - కహాఁ!

ఆసఫ్—బహెన్!

నూర్జ—బహెన్! తుంకౌన్ హై!— బహెన్! తుమేరాభాయీహూఁ! ఝూట్! బిల్ కుల్ ఝూట్! మేరాభాయీ ఏక్ చోర్ హై! —నమ్కహరామ్ హై ఓ మర్ గయా! — జావ్!

మహా—సమ్రాజ్ఞీ!

నూర్జ—హాఁ హాఁ! మై సమ్రాజ్ఞీహూఁ! సమ్రాజ్ఞీ!

మహా—ఆజ్ షాజహాన్ కో కిరీట్ ధారణ్ హోనా!

నూర్జ—కిరీట్ ధారణ్ హోనా! అచ్ఛా! జరూర్! కహాఁహై షాజహాన్? షాజహాన్.

షాజ—మా!

నూర్జ—మేరే పాస్ ఆవ్!

షాజ—మా! (దగ్గరకువస్తాడు.)

నూర్జ—తుమ్హారానామ్ షాజహాన్!

షాజ—హాఁ మా!

నూర్జ—తుం సమ్రాట్ బన్ గయా? — అచ్ఛా! — లో అవ్ మేరేసాథ్

(అంటూ సింహాసనంవంకకు పోతుంది.)

షాజ—హాగలాకర్ మే భీ ఏక్ పంథా హై! (అంటూ నూర్జహాన్ వెంట సింహాసనంవద్దకు వెళ్తాడు.)

నూర్జ—ఆవ్! బైటో యహాఁ (అని సింహాసనం చూపిస్తుంది)

షాజ—(సింహాసనంమీద కూర్చుంటాడు)

నూర్—దేఖో! జహాఁపనా-క్యా? భూల్‌గయీ-తుమ్హారానాం క్యాహై? జహాఁ_షాజహాఁన్! షాజహాన్. అచ్ఛా! షాజహాఁ! తుమ్హారీకిరీట్ ధారణ్ మేరీహాత్‌సే హోనా తుఝే అంగీకార్ హై!

షాజ—హై మా.

నూర్—తో శిర్ ఝుకో.

షాజ—(తలవంచును)

నూర్—(కిరీటంనెత్తి మీదపెట్టి సంతోషంతో చప్పట్లుకొడుతూ) హ హ్హహ్హ బోలో! అబ్ బోలో! సమ్రాట్ షాజహాఁకో జయ్‌హో!

అందరు—సమ్రాట్ షాజహాన్‌కీ జయ్‌హో!

షాజ—(సింహాసనమునుండి లేచి) అమ్మా! నాకనుగ్రహముగా ఈ ప్రక్క ఆసనంలో మీరు అధివసించి, నాతండ్రి ప్రేమించిన పవిత్రమూర్తిని తన్మయభక్తితో పూజింపనిండు!

నూర్—భూల్‌గయీ. కహాఁహై మేరీలైలా? కహాఁహై మేరీదాసీ?

షాజ—ఇదిగో మీలైలా (అంటూ ఒట్టి బొమ్మతోసహా స్వయంగా పట్టుకవచ్చి నూర్జహానుకు అందిస్తాడు. ఆబొమ్మను ఒడిలోపెట్టుకొని నూర్జహాను ముద్దాడుతూవుండగా) అమ్మా! మీకు మీలైలాకు ఇదేస్థానము, ఇటు, ఇటు (అంటూ ఆమెను సింహాసనం ప్రక్కనున్న మరోఆసనంమీద కూర్చోపెట్టి, ఆమె పాదాలను కనులకు అద్దుకుంటాడు. పిచ్చిసంతోషంతో నూర్జహాఁ నవ్వుతూ లైలానుచేతులలో ఊపుకుంటూవుంటుంది)

షాజ—(ఆదేశమయంలో) బోలో! మొగల్‌రాజ బంశ్‌కీ మాతా నూర్జహాఁకీ జయ్‌హో!

అందరు—మాతా నూర్జహాఁకీ జయ్‌హో!

నూర్జహాన్ కూడా చప్పట్లుకొడుతుంది

సుధా—సచివసామంత దండనాథులారా! భారతహిందూ ముస్లింసోదరులారా! మహోత్తరమైన ఈ చారిత్రక సమయమందు మహాత్మ అక్బరును మనసారస్మరించి, నానుడువబోవు విజ్ఞప్తిని చెవులతో ఆలకింతురుగాక.

పీ. పల్లకియొక్కటే; పల్లకిలోనున్న
దేవతయొక్కటే — దేశమాత.
బోయీలు పుత్రులే; పుత్రులు నిర్వురే;
ఒకడుహిందువు, మరియొకడు ముస్లిం
ధీరహిందూభాయి ! వీరముస్లింభాయి !
పల్లకి మోసెడిపద్ధతి విను !
ఒకమాట యొకపాట యొకశ్రుతి యొకగతి
ఒకచూపు ఒకలక్ష్యమొక్కటే తెరువు

అదియెపద్ధతి-అదియెకల్యాణసిద్ధి
అన్నా హైందవ ! భాయీ మహమ్మదీయ !
కన్నులవిరెండు వేర్వేరయున్ననేమి ?
కలిసిచూచెడి దృష్టి యొక్కటియె సుమ్ము !
అందరు — జయ్‌హో ! హిందూముస్లింల్ జయ్‌హో ! (కరతాళధ్వనులు)

(మంగళగీతం)

— సమాప్తి —

లక్ష్మీపవర్ ప్రెస్, తెనాలి. కా. 1000—12—48

నేటినటుడు వగైరా ★ ★ ★

[మూడు ఏకాంక నాటికలు]

రచయిత : కొప్పరపు సుబ్బారావు

వెల : ఒక రూపాయి   ది మోడరన్ పబ్లిషర్స్ (రిజిష్టర్డు) తెనాలి

— * అభిప్రాయాలు * —

"మీరు వ్రాసిన 'నేటినటుడు' ఉత్తమ నాటకరచనా విధానాన్ని సూచిస్తున్నది.'
—టి. రాఘవ, బళ్ళారి.

"సుబ్బారావుగారి రచనలో—ఇచ్చిన సలహాల్లో—ఎంతో దూర దృష్టీ, పరిణతా, ప్రతిభా కనబడుతున్నవి."
—ఆంధ్రపత్రిక

"సుబ్బారావుగారి కలం, అనుభవంచేత ఇందులో సానదేరింది. ప్రదర్శింప బడినట్లయితే, ఈమూడునాటికలున్నూ సంఘానికి ఏదో రూపంలో కొరడాదెబ్బల వలె తగులక మానవు."
—ప్రజామిత్ర

"సుబ్బారావుగారు తెలుగుదేశంలో ప్రజామోదంపడసిన నాటక రచనలో సిద్ధహస్తుడు. ఆనేర్పరితనమే ఈనాటకాలలోకూడ కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది."
—ములుకోల

"This publication is of a high literary order. It is vigorous writing all through. The book is instructive as well as enjoyable"
—HINDU

"These playlets are very well written and do great credit to the author who is out to expose social evils through his writings."

—SADHANA

The first 'The Present day Actor' is an interesting instructive bold and bright satire. The second 'Confession' is in high classical style reminiscent of the ancient Gupta period. The third 'The Robinhoods' an Opera, is the most telling satire ever written in Telugu, on the fables of the present day on the economic inequilibrium of society."

INDIAN EXPRESS